TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం మార్చి 02, 2026 | సంపుటి :01 | సంచిక :43 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1:00

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## భగ్గుమన్న చమురునాడి..

### భారతీయులున్న ట్యాంకర్‌పై ఇరాన్ దాడి..!



2లో

అంతర్జాతీయ చమురు రవాణాకు జీవనాడి వంటి హార్మూజ్ జలసంధి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతితో భగ్గుమంది. ఈ కీలక చమురు మార్గాన్ని మూసివేస్తున్నట్లు టెహ్రాన్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఓ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. పలావు దేశ పతాకంతో వస్తున్న స్కైలైట్ చమురు ట్యాంకర్‌పై ఆదివారం ఒమన్‌లోని ముసాండమ్ ద్వీపకల్పం వద్ద ఖసాబ్ పోర్టు వద్ద ఇరాన్ దాడి చేసింది. ఆ సమయంలో నౌకలో మొత్తం 20 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 15 మంది భారతీయులు.. మిగిలిన వారు ఇరాన్ జాతీయులు. ఈ దాడిలో నలుగురు గాయపడ్డారని ఒమన్ వెల్లడించింది.

### 27 అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు..

## దద్దరిల్లిన పశ్చిమాసియా



తమ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తాజాగా పశ్చిమాసియాలోని 27 అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో ప్రతిదాడులకు దిగింది. దీంతో పలు దేశాల్లో భారీగా పేలుళ్లు జరిగాయి. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళాలు నిన్నటి నుంచి ఆరోసారి పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులు నిర్వహించాయి.

మొత్తం 27 బేస్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. వీటిలో ఇజ్రాయెల్‌లోని టెల్ నోఫ్ ఎయిర్ బేస్, ఇజ్రాయెల్ ఆర్మీ ప్రధాన కార్యాలయం హాకిర్యా కూడా ఉన్నాయి. దీంతోపాటు ఇజ్రాయెల్‌లోని రక్షణరంగ ఫ్యాక్టరీలను కూడా ఇరాన్ టార్గెట్ చేసుకుంది.

2లో

# గల్ఫ్‌లో ఉద్రిక్తత..

### అత్యవసరమైతే తప్ప తెలుగువారు బయటకు రావొద్దు: సీఎం రేవంత్

హైదరాబాద్: ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాడుల దృష్ట్యా వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైతే తప్ప తెలుగు ప్రజలు బయటకు రాకూడదన్నారు. తెలుగువారిని రప్పించేందుకు కేంద్రంతో రాష్ట్రం సమన్వయం చేసుకుంటుందని వివరించారు. ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని.. రాష్ట్ర ప్రజల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోందని తెలిపారు.



## న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి కీలక పాత్ర:



అమరావతి: న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం వల్ల అనేక కేసులు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి సమస్యకు కోర్టుకు రావడమే పరిష్కారం కాదని, కుటుంబ తగాదాల వల్ల కోర్టుల్లో కేసులు బాగా పెరుగుతున్నాయని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు'కు ఆయన హాజరయ్యారు. " మధ్యవర్తిత్వం వల్ల న్యాయం జరుగుతుందని ఇరుపక్షాలకు నమ్మకం ఉండాలి. న్యాయవ్యవస్థపై ఎంతో నమ్మకంతోనే ప్రజలు కోర్టులకు వస్తున్నారు. కొన్ని కేసుల్లో కోర్టులు కూడా మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలి. మధ్యవర్తిత్వం ఇవాళ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. దీనివల్ల కలిగే ప్రయోజనాలను అనేక దేశాల్లో చూశాను. పేజి 2లో ▶

## హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కృషి:

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



2లో

పెదకూరపాడు: అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. మహిళలు, చిన్నారుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

## 4 లక్షల మందికి ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు తదితరులు

నారాయణగూడ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో ఏటా కొత్తగా 55 నుంచి 60 వేల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు 'హెచ్‌పీవీ' (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంత్రి శనివారం హైదరాబాద్ కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ల కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుంది. పేజి 2లో ▶



2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం



2లో

నెల్లూరు: నెల్లూరు జిల్లా సంగంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకపోవడం, నిల్వ చేయలేక ఇబ్బందులు పడటం అనేకసార్లు చూశానని, రైతు కంట కన్నీరు చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు.

## హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా..

### రాజకీయ సన్యాసం తీసుకుంటా: కేటీఆర్



హైదరాబాద్: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో నడుస్తోంది ప్రజాపాలన కాదని, బుల్డోజర్ పాలన అని ఆరోపించారు. మూసీ బాధితులకు అండగా కేకే నగర్ ఫేజ్ 2 నుంచి మధుపార్క్ రిడ్జ్ వరకు మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలతో కలిసి కేటీఆర్ 'మూసీ దండియాత్ర' నిర్వహించారు. కాంగ్రెస్ అంటే.. మోసం అని తెలిసే నగర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.3,866 కోట్లతో ఎస్టీపీలు నిర్మించడమే కాకుండా, ఒక్క ఇల్లు పడగొట్టకుండా ఉప్పల్ ప్రాంతంలో 5 కి.మీ మేర మూసీ సుందరీకరణ చేసినట్లు గుర్తు చేశారు.

పేజి 2లో ▶

# పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దు



- పేదల సంక్షేమం: అర్హులైన పేదలకు ఈ నెల 15వ తేదీలోపు ఇళ్ల స్థలాలతో పాటు, రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని దగ్గరుండి ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.
- ప్రతిపక్షాలకు హితవు: పేదలను అడ్డుపెట్టుకుని చిల్లర రాజకీయాలు చేయవద్దని, సంయమనం పాటించాలని ప్రతిపక్షాలకు సూచించారు.
- అక్రమాలపై విచారణ: భూదాన్ భూములపై ఆధారాలతోనే మాట్లాడుతున్నామని, అధికారులు తప్పు చేసి ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఖమ్మం: ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఈ నెల 15లోపు ఇళ్ల స్థలాలతోపాటు రూ.5 లక్షలు దగ్గరుండి ఇప్పిస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అధికారులు తప్పు చేసి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేయకుండా సంయమనం పాటించాలని అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం భూదాన్ భూములపై ఆధారాలతోనే మాట్లాడుతున్నట్లు చెప్పారు. పేజి 2లో ▶

## నెల్లూరు జీజీహెచ్‌లో అగ్ని ప్రమాదం..

## పిల్లల వార్డులో మంటలు




నెల్లూరు: నెల్లూరు జీజీహెచ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పిల్లల వార్డులో మంటలు వ్యాపించాయి. గర్భిణులు, బాలింతలు, ఆస్పత్రి సిబ్బంది భయంతో పరుగులు తీశారు. దట్టమైన పొగతో రోగులు, పిల్లలు ఉక్కిరి బిక్కిరయ్యారు. దీంతో అధికారులు ఆస్పత్రికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## జయహో జితేంద్ర..!

లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత ప్రభృతులు అప్పట్లో అరెస్టయి సుదీర్ఘంగా జైల్లో ఉండటం సంచలనం సృష్టించగా, ఇప్పుడా కేసులో కనీస ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని, ఊహాజనిత కథలతో కేసు కట్టారని నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు అంతకంటే సంచలనం కలిగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులను సీబీఐ--ఈడీ కేసులతో వేధిస్తున్నారంటూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో వెలువడిన ఈ తీర్పు అనేక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతోంది. చేయని నేరానికి తనను ఆరు నెలల పాటు జైల్లో నిర్బంధించి అవినీతిపరుడిగా ముద్ర వేశారని తీర్పు అనంతరం కేజ్రీవాల్ విలపించగా, ప్రాథమిక సాక్ష్యాలు కూడా లేకుండా కేసు కట్టిన సీబీఐకి చెందిన దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన విచారణ జరపాలని న్యాయాధికారి తన తీర్పులో పేర్కొనడం విశేషం. ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టులో సీబీఐ అప్పీలు దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి. అయితే ఇలాంటి సంచలనతీర్పులు అప్పుడప్పుడూ రావడం మన దేశంలో న్యాయ వ్యవస్థ ఇంకా పటిష్ఠంగానే ఉందన్న అభిప్రాయం కలిగిస్తూ ఉంటుంది. తీర్పులో భాగంగా న్యాయాధికారి జితేంద్రసింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలు గత కొంత కాలంగా చేస్తున్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పును బట్టి దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థ సీబీఐ విశ్వసనీయత మసకబారుతోంది. రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకోవడానికి లేదా అణచివేయడానికి సీబీఐ లేదా ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను పాలకులు దుర్వినియోగం చేస్తున్నారన్న అభిప్రాయం దేశ ప్రజల్లో కొంత కాలంగా ఉంది. ఈ తీర్పుతో సదరు అభిప్రాయానికి బలం చేకూరుతోంది. లిక్కర్ కేసు కారణంగా ఢిల్లీలో తాము అధికారం కోల్పోయామని, దమ్ముంటే మళ్లీ ఎన్నికలు జరపాలని తీర్పు అనంతరం కేజ్రీవాల్ సవాలు చేశారు. అటువంటి సవాలు చేసే హక్కు ఆయనకు ఉంది.ఎందుకంటే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేతగా ఆయన ఈ కేసు కారణంగా ఎన్నో కోల్పోయారు.ఆకాశం కూలినా సరే న్యాయం జరగాలి అని న్యాయాధికారి జితేంద్రసింగ్ తన తీర్పులో భాగంగా వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు. న్యాయ వ్యవస్థకు కూడా అవినీతి చెద పట్టిందన్న అభిప్రాయం బలపడుతున్న వేళ ఇటువంటి తీర్పులు దేశ ప్రజల్లో నైరాశ్యాన్ని తొలగిస్తాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి కేంద్ర ప్రభుత్వ ఎన్‌సీఈఆర్‌టీ సంస్థ ఎనిమిదవ తరగతి సిలబస్‌లో ఏకంగా ఒక పాఠ్యాంశాన్ని చేర్చడం, దానిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడం, దరిమిలా సదరు పాఠ్యాంశాన్ని తొలగించడం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఏ ఉద్దేశంతో అటువంటి పాఠ్యాంశాన్ని రూపొందించారో తెలియదు. ఈ దేశంలో న్యాయ వ్యవస్థ మాత్రమే అవినీతిమయం అవుతున్నదా? మిగతా వ్యవస్థలు పవిత్రంగా ఉన్నాయా? రాజకీయ వ్యవస్థ మాటేమిటి? దర్యాప్తు సంస్థల్లో పనిచేస్తున్న అధికారుల అవినీతి కొత్త పుంతలు తొక్కుతోందని వార్తలు వస్తున్నాయి కదా? ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేస్తున్న కేసులు, వాటిపై వెలువడుతున్న తీర్పుల విశ్వసనీయతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. మొత్తంగా చూస్తే అవినీతి మన ప్రజా జీవితంలో భాగంగా మారిపోయింది. ప్రజలు కూడా అవినీతిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీంతో నిజంగా అవినీతికి పాల్పడినవారు కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ పరిస్థితులలో శుక్రవారం నాడు ఢిల్లీ లిక్కర్ కేసులో న్యాయాధికారి జితేంద్రసింగ్ వెలువరించిన తీర్పు కొత్త ఆశలు చిగురించేలా చేస్తోంది. అయితే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న కేజ్రీవాల్‌ను తాడూ బొంగరం లేని కేసులో అరెస్టు చేసి దాదాపు ఆరు నెలల పాటు జైల్లో ఎలా ఉంచగలిగారు? ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అంతకాలం జైల్లో నిర్బంధించడం ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. దర్యాప్తు సంస్థలు ఎవరిపైన అయినా కేసులు కట్టగానే న్యాయస్థానాలు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం పరిపాటే.తొలుత పద్నాలుగు రోజుల పాటు రిమాండ్ విధిస్తారు. ఆ తర్వాత దాన్ని పొడిగిస్తుంటారు. ఈ కారణంగా నేరం చేయకపోయినా సిసోడియా దాదాపు ఏడాదిన్నర పాటు, కేజ్రీవాల్ 156 రోజుల పాటు, కవిత 165 రోజులు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు సమయంలో కేసులో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయా? లేవా? అని పరిశీలించాల్సిన బాధ్యత న్యాయాధికారులు, న్యాయమూర్తులపై ఉండదా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. దర్యాప్తు సంస్థలు చార్జిషీటు రూపొందించి దానిపై ట్రయల్ జరిగి తీర్పు వచ్చే వరకు నిందితుల పరిస్థితి ఏమిటి? నేరం జరగలేదని తీర్పు వచ్చే పక్షంలో నిందితులు కోల్పోయేదానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు ప్రజాప్రతినిధులు ఎవరైనా నెల రోజులు దాటి జైలులో ఉంటే వారు తమ పదవులు కోల్పోయే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తలపోస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసు నేపథ్యంలో ఈ ప్రతిపాదిత చట్టం సమర్థనీయమా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టి నెల రోజులకు మించి వారిని జైలుకే పరిమితం చేయడం ఈ రోజుల్లో పెద్ద విషయం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో యాభై రోజులకు పైగా జైల్లో ఉండాల్సి రాగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో రెండు నెలలకు పైగా జైల్లో ఉండి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవినీతి కేసులలో పదహారు నెలల పాటు జైలు జీవితం గడిపారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి సోరెన్ కూడా జైలుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో గిట్టని వారిని పదవి నుంచి తొలగించడానికి వారికి ఎంతటి ప్రజాదరణ ఉన్నప్పటికీ ప్రతిపాదిత చట్టం మార్గం సుగమం చేయదా? లిక్కర్ కేసులో నిర్దోషిగా కోర్టు ప్రకటించిన కేజ్రీవాల్ సంధించిన ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులలో ఎవరినైనా నెల రోజుల పాటు జైల్లో పెట్టడం పెద్ద కష్టం కాదు అని న్యాయవాద వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి.లిక్కర్ కేసు కారణంగా అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా వంటి వారు విలువైన రాజకీయ జీవితాన్ని కోల్పోయారు. అవినీతిపరులుగా వారిపై ముద్ర పడింది. అందుకే నిబ్బరంగా కనిపించే కేజ్రీవాల్ శుక్రవారంనాడు విలేకరుల సమావేశంలో విలపించారు. అంటే ఆయన అనుభవించిన మానసిక క్షోభ ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. మీడియా కూడా గతంలో లాగా లేదు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజానికి ఒకప్పుడు పెద్దపీట వేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మీడియా సంస్థల నిర్వహణ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాల వల్ల నిర్వహణ వ్యయం నానాటికీ పెరిగిపోతున్నది.

## హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా..

మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాత్రం రెండు, మూడు ఇళ్లు ఉండొచ్చుగానీ, పేదవాడికి ఒక ఇల్లు ఉంటే కంటగింపు ఎందుకని మండిపడ్డారు. రూ.16వేల కోట్లతో డీపీఆర్ పూర్తయ్యే పనికి.. రూ.లక్షన్నర కోట్లు ఎందుకని ప్రశ్నించారు. కమీషన్లకు ఎగబడి ప్రభుత్వానికి విలువ లేకుండా చేశారని దుయ్యబట్టారు. మధుపార్క్ రిట్జ్ మాత్రమే కాకుండా మూసీ పొడవునా 55 కిలోమీటర్ల మేర లక్షాయాభై వేల కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం ఎంతవరకైనా కొట్లాడతామని అన్నారు.

## న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి కీలక పాత్ర:

మొదటిపేజీ తరువాయి



మలేషియాలోని లీగల్ బార్ కీలకంగా వ్యవహరిస్తోంది. మనదేశంలో ప్రతిస్థాయిలోనూ మధ్యవర్తిత్వం రావాలి" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

**యువత, టెక్నాలజీ మన దేశానికి బలం: చంద్రబాబు**

అంతకుముందు సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. రాజధాని అమరావతి గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు వివరించినట్లు తెలిపారు. " అమరావతిని గొప్ప నగరంగా నిర్మిస్తున్నాం. మన దేశానికి యువత, టెక్నాలజీ పెద్ద బలం. 2047 నాటికి భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది." అని అన్నారు.

## 4 లక్షల మందికి ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

మొదటిపేజీ తరువాయి
ఈ వ్యాక్సిన్ తొలి నెల రోజులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉంటుంది. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేస్తాం. ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.3–4 వేల ఖర్చయ్యే ఈ వ్యాక్సిన్‌ను రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 లక్షల మందికి ఉచితంగా ఇవ్వబోతున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం: సీజేఐ

తిరుపతి: కోర్టుల్లో వాదనలు సరిగ్గా ఉన్నప్పుడే జడ్జీల నుంచి నాణ్యమైన తీర్పులు వస్తాయని



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. అలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. తిరుపతి పరిధిలోని దామినీడులో 16 కోర్టు భవనాల సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ న్యాయం అందించేందుకు నిర్దేశిత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. కోర్టు నూతన భవనంలో న్యాయవాదులకు మంచి సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ సెంటర్ ఉండాలని సూచించారు.

ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ గతంలో చాలా కోర్టుల్లో జడ్జీల ఛాంబర్లు సరిగా ఉండేవి కాదన్నారు. గతంలో కశ్మీర్ వరదలు వచ్చినప్పుడు హైకోర్టు భవనం పూర్తిగా మునిగిపోయిందని, టెంట్‌ల కింద కోర్టు కార్యకలాపాలు నిర్వహించామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగేలా సిబ్బంది వ్యవహరించాలని హైకోర్టు సీజే పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సు - కారు ఢీ.. ముగ్గురు దుర్మరణం



కళ్యాణదుర్గం గ్రామీణం: ఆర్టీసీ బస్సు, కారు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గువనపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ముదిగలకు చెందిన చెల్లెలు చంద్రకళ (32), తన సోదరులు శివకుమార్ (36), హనుమంత రాయుడు (40) కారులోనే ఇరుక్కుపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనంతపురం నుంచి రాయదుర్గానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టింది. కర్ణాటకలోని మొలకల్మూర్‌లో జరిగే వివాహానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డీఎస్పీ రవిబాబు, సీఐ హరినాథ్ తమ సిబ్బందితో సంఘటన స్థలికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కలంద్రం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## భగ్గుమన్న చమురునాడి..

### భారతీయులున్న ట్యాంకర్‌పై ఇరాన్ దాడి..!

మొదటిపేజీ తరువాయి

**ఏమిటీ హర్మూజ్ జలసంధి..**

అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి.

ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

**భారత్‌పై తీవ్ర ప్రభావం**

మన దేశం దిగుమతి చేసుకొనే ఎల్ఎన్‌జీలో సగానికిపైగా ఈ మార్గం నుంచే రావాల్సి ఉంటుంది. హర్మూజ్ మీదుగానే రావాల్సి ఉంది. ఇక రోజువారీ 55లక్షల పీపాల చమురును భారత్ ఈ మార్గం నుంచి దిగుమతి చేసుకొంటోంది. ఇది భారత చమురు అవసరాల్లో 40%శాతానికి సమానం. గత రెండు నెలల్లో ఇది 50% శాతానికి చేరింది. హర్మూజ్‌లో ఇబ్బందులు ప్రపంచ చమురు మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి.

**గతంలోనూ ట్యాంకర్లపై దాడులు**

1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి.

### 27 అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు..

## దద్దరిల్లిన పశ్చిమాసియా

మొదటిపేజీ తరువాయి
ఖతార్ గగనతలం ఆదివారం ఉదయం 7.30 సమయంలో పేలుళ్లతో దద్దరిల్లింది. దాని రాజధాని దోహాలో మొత్తం 11 పేలుళ్లు జరిగాయి. మరోవైపు ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్లు మోగుతూనే ఉన్నాయి.

దుబాయ్‌లో మూడు భారీ పేలుళ్లు సంభవించాయి. ఉదయం 8.15 సమయంలో ఇవి చోటు చేసుకున్నాయి. ఇరాన్ ప్రయోగించిన ఆయుధాలను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు గగనతలంలోనే పేల్చిసినట్లు తెలుస్తోంది. శకలాలు కూలడంతో దుబాయ్‌లో అత్యంత రద్దీగా ఉండే జబిల్ అలీ పోర్టులో భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా నౌకలకు మందుగుండు సరఫరా చేసే ఎంఎస్‌పీ షిప్‌పై నాలుగు డ్రోన్లతో దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. దీనిని ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌లో భాగంగా చేపట్టినట్లు వెల్లడించింది.

ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్ కూడా ప్రజలను అప్రమత్తం చేసింది. సైరన్లు మోగిన వెంటనే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించింది. ఇరాక్‌లోని ఇర్బిల్ ఎయిర్ పోర్టుపై దాడి జరిగింది. దీంతో భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. బాగ్దాద్‌లోని గ్రీన్ జోన్ సమీపంలో తీవ్ర ఆందోళనలు చెలరేగాయి. ఇరాన్ అధినేత ఖమేనీ మృతి నేపథ్యంలో ఇవి తలెత్తాయి.

## హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కృషి:

మొదటిపేజీ తరువాయి
చరిత్రలో తొలిసారిగా అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెదేపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి అప్పుల భారాన్ని మోపిందని విమర్శించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

మొదటిపేజీ తరువాయి
"గత ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటి దయనీయ పరిస్థితులు రానివ్వకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆ పరిస్థితులు 90 శాతం మారాయి. రైతులు దళారుల బారిన పడటం, డబ్బు కోసం తిరిగే పరిస్థితులు ఇప్పుడు లేవు. కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ధాన్యం అమ్మిన 24గంటల్లోనే, నేరుగా వారి అకౌంట్లలో డబ్బు జమ అవుతోంది. దళారులు అత్యధిక ధరలు ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు" అని ఆనం చెప్పారు.

## పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయొద్దు

మొదటిపేజీ తరువాయి
పేదలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయవద్దని హితవు పలికారు.

వెలుగుమట్ల గ్రామ సర్వే నంబర్లు 147, 148, 149లోని భూదాన్ భూముల్లో పలువురు ఇళ్లు నిర్మించుకోగా.. సీసీఎల్ఏ, హైకోర్టు ఆదేశాలతో ఈ నెల 24న అధికారులు 652 పైగా ఇళ్లను తొలగించారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూశాఖ విచారణలో నకిలీపత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగుచూడటంతో పలువురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. అక్రమ గృహాల తొలగింపుతో రూ.250 కోట్ల విలువైన భూమిని స్వాధీనపరచుకున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న త్రిపుర ముఖ్యమంత్రి

తిరుపతి: తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయాన్ని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా దర్శించుకున్నారు. ఆయన ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రోడ్లకు మహర్దశ: ఎమ్మెల్యే నల్లమిల్లి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రహదారులపై దృష్టి పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం రూ.80 లక్షల వ్యయంతో అనపర్తి ఎర్ర కాలువ వంతెన వద్ద నుండి ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి (వీర్రాజు మామిడి) వరకు నిర్మించే బిటి రోడ్డు కు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ కర్రి సునీల్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచ్లు వారా కుమారి,గొల్లు హేమ తులసి, ఓగిరెడ్డి రాధ, కర్రి శేషారత్నం, చింతా సుజాత వీర్రాఘవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మీ ప్రభుత్వం మీ చేతుల్లోనే..!!

» సర్కారును స్వాదీనం చేసుకోండి
» ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపు
» ఇరాన్ వద్ద అణ్వాయుధాలు
» ఉండడాన్ని సహించమని స్పష్టీకరణ

వెస్ట్ పామ్ బీచ్: 'మీ ప్రభుత్వాన్ని మీరు స్వదీనం చేసుకోండి'అంటూ ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.
ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధి కార్యక్రమం కొనసాగిస్తోందని, అమెరికా భూభాగాన్ని తాకే క్షిపణులను తయారు చేసే పనిలో నిమగ్నమైందని ఆరోపించారు. తమ మాట పెడచెవిన పెట్టినందుకే ఇరాన్‌పై దాడులకు దిగాల్సి వచ్చిందని తేల్చిచెప్పారు. ఇరాన్‌పై వైమానిక దాడుల పట్ల ఆయన స్పందించారు. ఈ మేరకు 8 నిమిషాల నిడివి గల వీడియోను 'ట్రూత్ సోషల్'లో పోస్టుచేశారు. ట్రంప్ ఏం చెప్పారంటే..

**ఇరాన్ పాలకులు అమెరికా చావును కోరుకుంటున్నారు**
"కొద్దిసేపటి క్రితమే అమెరికా సైన్యం



ఇరాన్‌లో ఆపరేషన్ ప్రారంభించింది. ఇరాన్ నుంచి ఎదురవుతున్న ముప్పును అంతంచేసి, అమెరికా ప్రజలను రక్షించడమే మా అంతిమ ధ్యేయం. దుష్ట మనస్తత్వం కలిగిన కొందరు వ్యక్తుల గుంపు, వారి హానికర కార్యకలాపాలు అమెరికాకు, మా సైనిక దళాలకు, విదేశాల్లోని మా స్థావరాలకు, మా మిత్రదేశాలకు ప్రత్యక్షంగా ప్రమాదకరంగా మారాయి. ఇరాన్ పాలకులు గత 47 ఏళ్లుగా అమెరికా చావును కోరుకుంటున్నారు. రక్తపాతం సృష్టిస్తున్నారు. సామూహిక హత్యలకు తెగబడుతున్నారు.
మా దేశాన్ని, మా సైన్యాన్ని, ఇంకా చాలా దేశాల్లో అమాయక ప్రజలను టార్గెట్ చేశారు. గతంలో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని హింసాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. పదుల సంఖ్యలో అమెరికన్లను 444 రోజులపాటు బందీలుగా మార్చారు. 1983లో ఇరాన్ అండదండలున్న ముష్కరులు బీరూట్‌లో అమెరికా జవాన్లపై భీకర దాడులకు పాల్పడ్డారు. 241 మంది జవాన్లను బలి తీసుకున్నారు. 2000 సంవత్సరంలో మా నౌక(యూఎస్ఎస్ కోల్)పై దాడులు చేశారు. ఈ ఘటనలో చాలామంది మృతిచెందారు. ఇదంతా మేము మౌనంగా చూస్తూ కూర్చోవాలా? అరాచకానికి ముగింపు పలకాల్సిన అవసరం లేదా?

**మీరు కోరుకున్నది ఇచ్చే అధ్యక్షుడిని నేనే**
ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డులకు, ఇరాన్ సైనిక దళాలకు, పోలీసులకు నేను చెప్పేది ఒక్కటే. తక్షణమే ఆయుధాలు వదిలేసి లొంగిపోండి. అది సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయం ఒకటి ఉంది. అదే.. చచ్చిపోవడం. లొంగిపోతారో, చచ్చిపోతారో తేల్చుకోండి. లొంగిపోతే గౌరవప్రదంగా చూసుకుంటాం. ఇరాన్ ప్రజలకు చివరిగా నేను చెప్పేది ఏమిటంటే.. మీ స్వాతంత్ర్యం మీ చేతుల్లోనే ఉంది. భద్రంగా ఉండండి. ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు. బయట పరిస్థితి భయానకంగా ఉంది. బాంబుల మోత మోగుతోంది. ఈ దాడులు ఆగిపోయాక మీ ప్రభుత్వాన్ని మీ చేతుల్లోకి తీసుకోండి.
ఈ ప్రభుత్వం ముమ్మాటికీ మీదే. ప్రభుత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మీదే. మీరు ఎన్నో ఏళ్లుగా అమెరికా నుంచి సాయం కోరుతున్నారు. కానీ, ఆ సాయం దక్కలేదు. గతంలో ఏ అధ్యక్షుడు కూడా ఇరాన్ ప్రజలకు అండగా ముందుకు రాలేదు. ఈరోజు రాత్రి నేను ముందుకొచ్చా. మీరు కోరు కున్నది ఇచ్చే అధ్యక్షుడు మీ ముందున్నాడు. మా మద్దతు మీకు ఉంటుంది. ఇది చర్యకు దిగే క్షణం. ఈ సందర్భాన్ని వృథా కానివ్వొద్దు. మీ విధిని మీరే రాసుకోండి. సౌభాగ్యవంతమైన, గొప్పదైన భవిష్యత్తు మీకు చేతికి అందేటంత దూరంలోనే ఉంది"అని డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు.

# లేబర్ కార్మికులకు ఇన్సూరెన్స్, ప్రమాద బీమా.

» లేబర్ ఆఫీసర్ హరిబాబు.




**భారతీయ వెలుగు/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా/ ఆత్మకూరు. మార్చి 1.**
భవన నిర్మాణ కార్మికులకు ఎంతో మేలు చేకూర్చే పథకం నేటి నుంచి ప్రారంభమవుతుందని భవన నిర్మాణ కార్మికులు ?130 చెల్లించి కార్మిక శాఖ కార్యాలయం నుంచి గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు ఐదేళ్లపాటు నాలుగు రకాల ఉచిత పథకాలు లభిస్తాయి. ప్రమాద, సహజ మరణణాలకు ఇన్సూరెన్స్, మరణించిన వారికి కర్మకాండ ఖర్చులు, కుటుంబంలో మహిళలకు డెలివరీ ఖర్చులు అందించబడతాయని ఆత్మకూరు లేబర్ ఆఫీసర్ హరిబాబు తెలిపారు.

# అత్యంత క్రూరుడైన ఖమేనీ మరణించాడు.. ట్రంప్

» గల్ఫ్ దేశాల్లో పెరిగిన ఉద్రిక్తత..
» ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి చెందినట్లు ట్రంప్ ప్రకటన
జఅమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో హతమైనట్లు వెల్లడి




**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
ఇరాన్ ప్రజలకు స్వేచ్ఛ దగ్గరపడిందన్న ట్రంప్ మధ్యప్రాచ్యంలో పెను ప్రకంపనలు సృష్టించే పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ మరణించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. శనివారం అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన సైనిక దాడిలో ఖమేనీ హతమైనట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో వెల్లడించారు. "చరిత్రలోనే అత్యంత క్రూరుడైన ఖమేనీ మరణించాడు. ఇది ప్రపంచవ్యాప్తంగా అతడి వల్ల ప్రాణాలు కోల్పోయిన వారందరికీ దక్కిన న్యాయం" అని పేర్కొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాజకీయ కుట్రను ఖండించిన : పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్ (ఆర్కే)

**ఇది విద్యా కమిషన్ రిపోర్ట్ కాదు సీఎం రిపోర్టు!**

ఆదివారం ఎలుకతుర్తి మండల కేంద్రంలో పత్రిక విలేకరులు నిర్వహించిన సమావేశంలో పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో వైద్య రంగంలో తీసుకొస్తున్న మార్పులు హర్షనీయం. కానీ ఉపాధ్యాయుల జీతాలతో,జీవితాలతో పొట్ట కొట్టే మార్గాలు ఆలోచించడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుగా లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏర్పాట్లు చేసుకోవాలి. విద్యా కమిషన్ చైర్మన్ మురళి తన కమిషన్ లో కార్యవర్గ సభ్యులుగా 19 మంది ప్రొఫెసర్లు ఇతరులు ఉన్నారు ,పిహెచ్డి హోల్డర్లు ఉన్నారు అని అన్నారు కానీ క్షేత్రస్థాయిలో అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు లేకపోవడం బాధాకరం వారి అనుభవాలు, ఆలోచనలను,మనోభావాలను దెబ్బ తీసే విధంగా రిపోర్టు ఉన్నందుకు తీవ్రంగా ఖ0డిస్తున్నామన్నారు ఆర్కే వెంకట్. ప్రతి ఉద్యోగి 12 నెలలు సర్వీస్ చేస్తే ఒక నెల జీతం ఇన్కమ్ టాక్స్ కే వెళ్తుంది .మరి ఆ నెల వారి కుటుంబాల సాధక బాధకాలు ప్రభుత్వం చూసుకుంటుందా ?అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల రిక్రూమెంట్ లో ప్రొఫెషనరీ పీరియడ్లో కేవలము 1200 -1500 జీవితానికి పనిచేసిన చరిత్ర మాది . ఏ శాఖలో ఇంత తక్కువ జీతం పనిచేసిన ఆనవాళ్లు ఉంటే దయచేసి మురళి చెప్పాలన్నారు.ఈ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాకు ఆర్థికంగా ఏ ప్రయోజనం కలగలేదని, డిఏలు పెండింగ్ లో ఉన్నాయి,కేవలము నెల జీతం ఫస్ట్ తారీకునే వస్తుంది, కానీ పిఆర్సి లేదు, సర్వీస్ రూల్స్ లేవు ,సిపిఎస్ రద్దు లేదు,నగదురహిత వైద్యము లేదు ఏవీ లేవు మాకు ఆకాశంలో చుక్కలు తప్ప మమ్మ ఆదుకునే ముఖ్యమంత్రి కూడా మా అరణ్య రోదన విన్న సందర్భము లేదు. గత ప్రభుత్వము తంబు ఇంప్రెషనతో బాధపెడితే ,ఈ ప్రభుత్వం ఎఫ్ ఆర్ ఎస్ ద్వారాఎందరో మంది ఉపాధ్యాయుల ప్రాణాలు తీస్తుంది. ప్రతి గ్రామానికి గుడి బడి లేని వ్యవస్థ ఏనాటికి బాగుపడదని మురళి అర్థం చేసుకోవాలి. ప్రైవేటు బడులను ప్రోత్సహించే ఉన్నతాధికారులపై,ప్రభుత్వంపై చర్యలు ఎవరు తీసుకుంటారో అర్థం కాకుండా అయోమయంలో ఉపాధ్యాయ వర్గం కొట్టుమిట్టాడుతుందన్నారు. ఏడు దశాబ్దాల కాలం నుండి ప్రభుత్వ బడులను బాగు చేద్దాం ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడదాం అన్నా కోరిక నాటి,నేటి ప్రభుత్వానికి లేదన్నారు. ఈ అంశము ఒక లీడర్ గా తన ఉపాధ్యాయ వర్గానికి జరుగుతున్న అన్యాయానికి ఎంతో మానసిక క్షో భ అనుభవిస్తున్నానని అన్నారు. అయినా ప్రభుత్వము విద్య కమిషన్ మరొకమారు పునరాలోచించి ప్రభుత్వ బడుల పటిష్టతకు, విద్యాభివృద్ధికి ,వైద్య రంగానికి మరువలేని సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఉద్యోగులు ఉపాధ్యాయులు జీవితకాలం ఈ ప్రభుత్వాన్ని గుర్తించుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాభిమానులు ,మేధావులు పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర, జిల్లా,మండల శాఖ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.?

# కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా మార్చి 24న చలో ఢిల్లీని జయప్రదం చేయండి.

- సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్

**భారతీయ వెలుగు కడప జిల్లా**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 24వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిపిఎం పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ తెలియజేశారు.
ఆదివారం నాడు కడప నగరంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
కోట్లాదిమంది కార్మిక వర్గ ప్రయోజనాలను అణగదొక్కే విధంగా లేబర్ కోడ్ల నోటిఫికేషన్ తీసుకురావటం దుర్మార్గమన్నారు. అనేక త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులన్నీ లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల నిర్వీర్యమైపోతాయని ఆయన తెలిపారు.
8 నుండి 12 గంటలకు పని గంటలను పెంచటం కార్మిక వర్గ శ్రమను మరింత తీవ్రంగా దోపిడీ చేయడమేనన్నారు.
కార్మికుల యొక్క ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా



లేబర్ కోడ్స్ ను అమలు చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.
కార్మిక శక్తిని కొల్లగొట్టి కార్పొరేట్ల సంపదను మరింత రెట్టింపు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.
2005లో ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ జిరాంజీని అమలు చేయటం సమంజసం కాదన్నారు.
గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతో తోడ్పడిందని ఆయన తెలిపారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు.
ఈ పథకం అమల్లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను భరించేదని, దాన్ని 60 శాతానికి తగ్గించారన్నారు.దీని కారణంగా ఆయా రాష్ట్రాల మీద అధిక భారం పడుతుందని జీరాంజీ పథకాన్ని అమలు చేయకుండా నిలిపివేసే ప్రమాదం ఉందన్నారు. పని గంటలు పెంచామని చెబుతున్న వాస్తవంగా పనే లేకుండా పోయే పరిస్థితి కనిపిస్తోందన్నారు.
విద్యుత్ సవరణ బిల్లును సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. విద్యుత్ రంగాన్ని స్మార్ట్ మీటర్లు బిగింపు తదితరాల పేరుతో ఆదానికి కట్టబెట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఈనెల 24వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం నగర నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

# పట్టణంలోనే పాల్సాబ్ గుట్ట ప్రగతిని ఆదర్శమ్ చేస్తా

- 57వ డివిజన్ కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్/హైదరాబాద్,మార్చి:1,**
ప్రజల సహకారంతో పాల్సాబ్ గుట్ట ప్రగతికి పునరంకితమై పనిచేస్తాన ని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 57వ డివిజన్ కార్పొరేటర్ యం.పి. ప్రవీణ్ కుమార్ అన్నారు. కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనను పాల్సాబ్ గుట్టలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఘనంగా సన్మానించిన, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఒక కార్పొరేటర్ గా కాకుండా ఒక సేవకుడిగా ప్రతి ఒక్కరికి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి తన శక్తిమేర కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో 57వ డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి కార్పొరేషన్ లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే



ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. డివిజన్ నందు ఏళ్ల తరబడి పేరుకు పోయిన సమస్యలను తెలుసు కునేందుకు క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో
తాగునీరు సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల నిర్మాణం లాంటి పనులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక కార్యచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు, యువత, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అనంతరం కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ ను కాలనీ వాసులు పెద్ద ఎత్తున సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు ఎ.ఆడమ్స్, ఆనంద్ కుమార్, ప్రభాకర్, జిహెచ్ యం దశరథ్ నాయక్, పి ఆర్ టి యు టి ఎస్ సోషల్ మీడియా కమిటీ మెంబర్ లయన్ అశ్విని చంద్రశేఖర్, విశ్రాంత జి హెచ్ యం జ్యోతి, కండక్టర్ శ్యామ్ సుందర్, మనోహర్, ఆంజనేయులు, రాజు, శ్రీకాంత్, నితీష్, సుమన్, సత్యం , శ్యామ్ మోహన్, వెంకటేష్, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్ పదవ తరగతి 1994 మిత్ర బృందం ఆధ్వర్యంలో శంకర్పల్లి చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ కు సన్మానం

**భారతీయ వెలుగు మార్చి 1**
శంకర్పల్లి మున్సిపల్ లో ఆదివారం నాడు దోస్త్ మేరా దోస్త్ 1994 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి మనలో ఒక్కొక్కరు ఒక రంగంలో తమ తమ స్థాయిలో గుర్తింపు చెందిన వారికి సన్మానం చేయడం జరిగింది 1994 బ్యాచ్ లో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా సాతప్రవీణ్ కుమార్ చైర్మన్ బాధ్యతలు చేపట్టినందుకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా భావించడం జరిగింది మరియు అదే ఎన్నికల్లో
1 వాడులో కౌన్సిల్గా ఎర్రోళ్ల ఆనంద్ గెలుపొంది నందుకు సన్మానం చేయడం జరిగింది మరియు చందిప్ప గ్రామంలో ఉప సర్పంచ్ గా గెల్పొందిన నర్సింలు మరియు సింగపురం గ్రామానికి చెందిన పోలీస్ డ్యూటీ చేసి ఖైదీలను ప్రాణాలకు




తెగించి పట్టుకున్నందుకు అతనికి సన్మానం చేయడం జరిగింది. అలాగే సంతోష్ కుమార్ కూడా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిరియాల రామకృష్ణ బుల్కాపురం మహేందర్ రెడ్డి రాజు




పంతులు అంజిరెడ్డి మంగల్ లక్ష్మణ్ తోట సంతోష్ సతీష్ కుమార్ రాజేశ్వర్గౌడ్ రాజు నాయక్నర్సింలు వెంకటేశ్వరరావు రాజశేఖర్ కృష్ణ యాదవ్ శ్రీరామ్ రెడ్డి ప్రభాకర్దోస్త్ మేర దోస్త్ బ్యాచ్ 1994 సభ్యులందరూ పాల్గొని వారి అభిప్రాయాలు తెలపడం జరిగింది

# పదవి విరమణ, ఉద్యోగానికి కానీ జీవితానికి కాదు

ప్రతి ఉద్యోగికి, పదవి విరమణ అనేది ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, మిగిలిన శేష జీవితాన్ని, కుటుంబ సభ్యులకు, కేటాయించాలని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ జాన్ కలరేకల్ పేర్కొన్నారు, ఈ మేరకు ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు సేవలు అందించిన ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ఏ నీరజ, సబీనా, కేజీయ విజయ్ కుమార్ లకు పదవి విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రదర్ జాన్ కలరేకల్ మాట్లాడుతూ.. లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులుకు సేవలందించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా, తీర్చిదిద్దేందుకు కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. ఇంతటి సేవలు అందించి, పదవి విరమణ పొందడం కొంతమేరకు బాధ కలిగిందన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత హోదాలో కొనసాగడం గొప్ప విషయం అన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం లిటిల్ ఫ్లవర్ పాఠశాల గొప్పతనం అని ఆయన కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన నలుగురు ఉపాధ్యాయులను లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీపి, వైస్ ప్రిన్సిపల్ అపోలీ డిసోజా, కరస్పాండెంట్ బ్రదర్ జై కబ్ మతాలి కునాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజిత్, రమేష్, శ్రీధర్, దీప్తి దేశ్వాల్, అభిలాష్, నీతో పాటు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 02, 2026

# ఏడాదిగా ఈ ప్రపంచానికి ఏమయింది!?

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ**
మధ్యప్రాచ్యంలో యుద్ధం మొదలైంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతోంది. ఇంకా ఎన్నో దేశాలు.. కదిలిస్తే బాంబులేసుకునేలా ఉన్నాయి. దీనికి కారణం ఎవరు.. ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఒక్కరే. ఆయనే అమెరికా అధ్యక్షుడు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంతర్జాతీయ సంబంధాల్లో ఒక రకమైన అస్థిరత చోటుచేసుకుంది. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు మిత్రదేశాలను విస్మరించడమే కాకుండా, శత్రువులతో నేరుగా ఘర్షణకు దారితీస్తున్నాయి. గతంలో ఉన్న దౌత్యపరమైన బంధాలను తుంచివేస్తూ, దూకుడుగా వ్యవహరించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అశాంతి నెలకొంటోంది.

**– రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని క్లిష్టతరం చేసిన ట్రంప్**

ముఖ్యంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఆయన అనుసరిస్తున్న అస్పష్టమైన వైఖరి, ఆ వివాదాన్ని పరిష్కరించే బదులు మరింత క్లిష్టతరం చేస్తోంది. ప్రస్తుతం ఇరాన్‌పై జరుగుతున్న దాడులు , అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసేలా ఉన్నాయి. గతంలో కుదిరిన అణు ఒప్పందాలను



పక్కనపెట్టడం, ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించడం వంటి చర్యలు ఆ ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చాయి. యుద్ధం అంటే కేవలం ఆయుధాల ప్రయోగం మాత్రమే కాదు.. అది సామాన్యుల జీవితాలను, ఇంధన ధరలను, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దారుణంగా దెబ్బతీస్తుంది. ఇదే అసలైన యుద్ధం.

**– బలప్రయోగమే ఫైనల్ అనుకుంటున్న ట్రంప్**

ట్రంప్ అనుసరిస్తున్న ఈ బలవంతపు దౌత్యం వల్ల ఇరాన్ వంటి దేశాలు తాడేపేడో అన్నట్లుగా అన్ని దేశాలపై మిస్సైల్స్ ప్రయోగిస్తోంది. యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరన్నది చారిత్రక సత్యం. మీరు అన్నట్లుగా, గెలిచిన వాడు కూడా తన ఆర్థిక వ్యవస్థను, మానవ వనరులను కోల్పోతాడు. అమెరికా ఇప్పటికే భారీ అప్పుల్లో ఉంది. ఇటువంటి సమయంలో కొత్త యుద్ధాలకు తెరలేపడం వల్ల అమెరికా డాలర్ విలువ పడిపోవడమే కాకుండా, ఆ దేశ అంతర్గత భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. ఇరాన్‌తో యుద్ధం గనుక ముదిరితే, అది కేవలం మధ్యప్రాచ్యానికే పరిమితం కాకుండా మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశం ఉందని విదేశీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అమెరికా నష్టపోతుంది.. ప్రపంచం కూడా !**

ట్రంప్ విధానాల వల్ల ఐరోపా దేశాలు కూడా అమెరికాపై నమ్మకాన్ని కోల్పోతున్నాయి. ప్రపంచానికి పెద్దన్నలా ఉండాల్సిన అమెరికా, ఇప్పుడు కేవలం తన స్వార్థం చూసుకునే దేశంగా మారిపోయింది. బెదిరింపులు, కిడ్నాప్‌లు, ఏకపక్ష దాడులు అనేవి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, మరో ఏడాది తిరిగేసరికి ప్రపంచ పటంలో అమెరికా ప్రాబల్యం తగ్గిపోవడమే కాకుండా, ప్రపంచం మొత్తం కోలుకోలేని ఆర్థిక మాంద్యంలోకి వెళ్లే ప్రమాదం ఉంది.
యుద్ధం వల్ల కలిగే నష్టం భర్తీ చేయలేనిది. ట్రంప్ తన వ్యూహాలను మార్చుకోకపోతే, అది కేవలం ఇతర దేశాలకే కాదు, స్వయంగా అమెరికా పతనానికి కూడా పునాది కావచ్చు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**– మన ఊరి న్యూస్ సీఈవో మసున లక్ష్మణ్ కుమార్**



**భారతీయ వెలుగు హైదరాబాద్, మార్చి 01:**
పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని మన ఊరి న్యూస్ సీఈవో మసున లక్ష్మణ్ కుమార్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జల్ పల్లి డివిజన్, శ్రీరామ కాలనీలో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఇంట్లోని చెత్తను రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ మునిసిపల్ సిబ్బందికి మాత్రమే చెత్తను అందజేసి రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. రోడ్లపై చెత్త వేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు ప్రజలు వివిధ రోగాల బారిన పడుతూ.. అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒకరిద్దరు చేసే తప్పిదాల వల్ల ప్రజలందరూ ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.. అందువల్ల ప్రజలు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భవిష్య స్కూల్, కోటి విద్యాలయం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శోకసంద్రంలో ఇరాన్

- » ఇరాన్ అగ్రనేత ఖమేనీ మృతి.,
- » ధృవీకరించిన ఇరాన్ అధికారిక మీడియా
- » అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ హతం,
- » టెహ్రాన్‌లో ధ్వంసమైన ఖమేనీ నివాసం..
- » 40 రోజులు సంతాపదినాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
గత కొన్ని గంటలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఇరాన్ అత్యున్నత ఆధ్యాత్మిక నేత (సుప్రీం లీడర్) అయతొల్లా అలీ ఖమేనీ (86) మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ అధికారిక టెలివిజన్ ఆదివారం ఉదయం ధృవీకరించింది. అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో భాగంగా టెహ్రాన్‌లోని ఆయన నివాసమే లక్ష్యంగా జరిగిన గగనతల దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ విప్లవానికి




దిక్సూచిగా ఉన్న ఖమేనీ మరణంతో దేశవ్యాప్తంగా సంతాప దినాలను ప్రకటించే అవకాశం ఉంది. అంతకుముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఖమేనీ హతమైనట్లు ప్రకటించగా, తాజాగా ఇరాన్ మీడియా కూడా దీనిని ధృవీకరించడం అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది., కుప్పకూలిన భవనం.. చెల్లాచెదురైన నాయకత్వం:, శనివారం తెల్లవారుజామున జరిగిన అతిపెద్ద దాడిలో ఖమేనీ ఉంటున్న పటిష్టమైన భవనం పూర్తిగా ధ్వంసమైంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం ఆ ప్రాంతం మొత్తం శిథిలాలయంలా మారింది. ఖమేనీతో పాటు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (IRGC) కీలక కమాండర్లు, రక్షణ మంత్రి కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. 1989 నుంచి ఇరాన్ పగ్గాలు చేపట్టిన ఖమేనీ యుగం ముగియడంతో, తదుపరి వారసుడు ఎవరనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కరాటే పోటీల్లో మోడరన్ హై స్కూల్ విద్యార్థుల అద్భుత విజయం

- గోల్డ్ మెడల్ సాధించిన మంథన్ గైక్వాడ్, హర్షవర్ధన్
- అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలి




**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి: 01**
కాటేదాన్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో మోడరన్ హై స్కూల్ మంథన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోటీల్లో మంథన్ గైక్వాడ్, ఈ. హర్షవర్ధన్ అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించి బంగారు పతకాలు సాధించి ప్రథమ స్థానాలు దక్కించుకున్నారు.వారి విజయం పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని యాజమాన్యం తెలిపింది. క్రమశిక్షణతో కూడిన సాధన, కోచ్ సుధాకర్ సమర్థవంతమైన శిక్షణ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా ముత్యం రెడ్డి, సచ్‌దేవి,ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న విద్యార్థులనుఅభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రాంగణంలో విజేతలకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు.

# బ్యాంకు సెలవులు -- మార్చి 2026 పూర్తి వివరాలు

మార్చి 2026లో బ్యాంక్ సేవలను వినియోగించే కస్టమర్లు ముందుగానే తమ ఆర్థిక లావాదేవీలను ప్రణాళిక చేసుకోవడం అవసరం. ఈ నెలలో ప్రధాన పండుగలు మరియు సాధారణ వారాంతపు సెలవులు కలిపి మొత్తం 11 రోజులు బ్యాంక్ బ్రాంచ్‌లు మూసివుండనున్నాయి.
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సెలవుల క్యాలెండర్ ప్రకారం రాష్ట్రాలవారీగా సెలవుల్లో స్వల్ప మార్పులు ఉంటాయి.
ప్రధాన పండుగల సెలవులు:
మార్చి 3 -- హోలీ
మార్చి 19 -- ఉగాది
మార్చి 20 లేదా 21 -- రంజాన్ (రాష్ట్రానుసారం)
మార్చి 27 -- శ్రీరామనవమి




**వారాంతపు సెలవులు:**
మార్చి 1, 8, 15, 22, 29 -- ఆదివారాలు
మార్చి 14 -- రెండో శనివారం
మార్చి 28 -- నాలుగో శనివారం

ఈ విధంగా మొత్తం 11 రోజులపాటు బ్యాంక్ బ్రాంచ్ సేవలు నిలిచిపోతాయి. ముఖ్యంగా ఉగాది మరియు రంజాన్ పండుగలు వారాంతానికి సమీపంలో రావడంతో రెండు లాంగ్ వీకెండ్స్ ఏర్పడే అవకాశం ఉంది.
అయితే బ్రాంచ్‌లు మూసివున్నప్పటికీ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా డబ్బుల బదిలీలు, బిల్లుల చెల్లింపులు, ఖాతా వివరాల పరిశీలన చేయవచ్చు. ఏటీఎంలు సాధారణంగా పనిచేస్తాయి.
చెక్ క్లియరింగ్, డిమాండ్ డ్రాఫ్ట్ జారీ, నగదు డిపాజిట్ వంటి కౌంటర్ సేవలు మాత్రం సెలవు రోజుల్లో అందుబాటులో ఉండవు. కాబట్టి అవసరమైన పనులను ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిది.

# ధర్మం నిలబడుతుంది - అధర్మం అంతం అవుతుంది.

**– అఖిల భారత ధర్మజాగరణ ప్రముక్ ఆలే శామ్ కుమార్ జీ**






**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:2,**
భారత దేశాన్ని ఎన్నో విధాలుగా నాశనం చేయడానికి ఎంతో మంది మనపై దాడులు చేశారు. కానీ మన దేశం లో ఉన్న ధర్మం, సంస్కృతి, అహింస మార్గం, మన కట్టు బట్టలు, సర్వేజెన సుఖినోభవంతు అని నిత్యం ప్రార్థించే అవతార పురుషులు, ఋషులు ఉన్నందున సంతాన ధర్మం నిలబడే ఉందని, అధర్మమ్ అనుసరించే అన్ని సమాజాలు అంతం అవుతాయాని అఖిల భారత ధర్మజాగరణ ప్రముక్ ఆలే శామ్ కుమార్ జీ అన్నారు. ఆదివారం వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో శాఖల సంఘమము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్ కుమార్ జీ మాట్లాడుతూ ఎన్నో ఇతర మతస్తులకు గ్రంధాలు ఒక్కటే కానీ మనకు మాత్రం వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, భగవద్గీత, ఇలా ఎన్నో ఉన్నాయి. అన్నిటి సారమే మన ధర్మం, మన ధర్మం ఎప్పుడూ కూడా అధర్మాణి, హింసను చేయమని ప్రోత్సహించదు అన్నారు. మన ధర్మం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. మన ధర్మానికి హాని జరిగినప్పుడల్లా ఒక్క అవతార పురుషుడు పుడతాడు. ప్రపంచం ఇప్పుడు హిందూధర్మం వైపు చూస్తుంది, ఎందుకంటే ఇక్కడ ప్రతి ప్రాణిని ప్రేమించు గుణం, చెట్టును, పుట్టను పూజించే గుణం, రాయిని మొక్కే గుణం, నీరుని కాపాడుకునే గుణం, ఇలా సమస్త జీవరాశులు రశిస్తూ జీవించే తత్వం కలిగిన దేశం అందుకే అందరి చూపు మన హిందూ దేశం, మన హిందూ ధర్మం వైపు చూస్తున్నారు. ఇవన్నీ ఆలోచించిన పరమ పూజేనియ డాక్టర్ జీ 1925 లో సంఘాన్ని స్థాపించారు. సంఘం స్థాపించి 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఎన్నో ఆటు పోట్లను తట్టుకొని, ఈ శత జయంతి ఉత్సవాలు చేసుకుంటుంది. శాఖకు ప్రతి రోజు రావడం వల్ల వ్యక్తి నిర్మాణం జరుగుతుంది. ఆ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం జరుగుతుందని, అని డాక్టర్ జీ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో 6 నగర్ శాఖలు: 5 ఉపమండలలు మొత్తం:11 శాఖలు పాల్గొనాయి.
తరుణ (యువకులు)198 బాల: 41 మొత్తం: 239 మంది పాల్గొనారు. ఈ కార్యక్రమం మన తెలంగాణ ప్రాంతం అంతట ఒక్కటే రోజు నిర్వహించడం మరో విశేషంగా చెప్పవచ్చని తెలిపారు. మార్చి1 2026 నాడు ఉదయం 7:30 నుండి 9:00 గంటల వరకు నిర్వహించారు. కార్యక్రమం లో నగర కార్యవాహ్ మాడపతి సంగమేశ్వర్, సహా కార్యవాహ్ బసవరాజు, స్వయం సేవకులు పాల్గొనారు.

# 8న హనుమకొండ మూకాంబిక జ్యోతిష్యాలయం లో ధన్వంతరి హోమం

**భారతీయ వెలుగు, హనుమకొండ,మార్చి 01:**
మార్చి 8న హన్మకొండ ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట లో ధన్వంతరి హోమం కార్యక్రమం ఉంటుందని, అనంతరం గవ్వల ప్రశ్న ద్వారా జ్యోతిష్యం చూడబడనని ఓరుగల్లు ప్రజలు సద్వినియం చేసుకోవాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డా॥ కె, విష్ణు నంబూద్రి తంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జాతక పరిశీలన చేసి కేరళ గవ్వల ప్రశ్న ద్వారా గ్రహ దోశ నివారణకు శాంతి, హోమములు చేయుదును. ధన్వంతరి హోమం ఎందుకు చేయాలి? చేయడం వలన కలిగే ఫలితాలు హోమం జరుగు తేది. 08.03.2026 (ఆదివారం), ఉ॥5.00 గంటలకు స్థలం: ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ. 1) హిందూ విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి దీర్ఘాయువు, ఆరోగ్యానికి దేవత, భగవంతుడు దేవతలకు వైద్యుడు, ఆయుర్వేద వేదమైన ఆయుర్వేదానికి దేవుడు, కాబట్టి రోగులు, వైదులు ఇద్దరూ భగవంతుడిని పూజిస్తారు. వ్యాధికి చికిత్సతోపాటు వైద్య దేవుడైన ధన్వంతరి దేవుడిని ప్రార్థించడం మరియు ధన్వంతరి



హోమం చేయడం చాలా ప్రయోజకరంగా ఉంటుందని, మన ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ఇది ప్రధాన వ్యాధులు లేదా శారీరక మరియు మానసిక, అనారోగ్యాల నుండి కోలుకోవడంలో కూడా సహాయపడుతుంది. ధన్వంతరి హోమం చేయడం ద్వారా అన్ని రకాల వ్యాధులు నయమవుతాయని, ధీర్ఘాయుషు, ఆరోగ్యం లభిస్తాయన్నారు. ఆరోగ్య రుగ్మతలకు శక్తివంతమైన నివారణ, వ్యాధులు, ఇబ్బందులు, చింతలను అధిగమించడంలో సహాయపడుతుందని, ఈ హోమం శాంతి, శక్తి స్థాయిని మెరుగుస్తుంది. మన కర్మ దశలను కూడా తొలగిస్తుందన్నారు. 2) ధన్వంతరి హోమం ఔషధ మొక్కలను ఉపయోగించి నిర్వహిస్తారు. ఇది శరీరమంతా ఔషధ గుణాలను విడుదల చేస్తుంది. తద్వారా శారీరక రుగ్మతలను తగ్గిస్తుంది. ధన్వంతరి హోమం మన జాతక చక్రం నుండి మృత్యువు అనే దుష్టత్వాన్ని తొలగిస్తుంది. శ్రీ మహావిష్ణువు మోక్షమంత్రం అని కూడా పిలువబడే ధన్వంతరి మంత్రం. మరణ భయాన్ని తొలగిస్తుందని, వివిధ కారణాల వల్ల కలిగే అసహజ మరణాల నుండి మనలను రక్షిస్తుంది. ఈ హోమం చేసుకోవడం వలన మరణ భయాన్ని అధిగమించడంలో తోడ్పాడుతుంది. ఇది నవగ్రహాల దుష్ప్రభావాలను తగ్గిస్తుందన్నారు. 3 సంవత్సరాల జీవితాన్ని పొందేలా చేస్తుందన్నారు. ఈనెల 8న ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డాక్టర్ కె, విష్ణు నంబూద్రి తంత్రి కోరారు. మరిన్ని వివరాలకు 7382633461/9676446572 సంప్రదించాలన్నారు.

# పదవి విరమణ, ఉద్యోగానికి కానీ జీవితానికి కాదు

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 01:**
ప్రతి ఉద్యోగికి, పదవి విరమణ అనేది ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, మిగిలిన శేష జీవితాన్ని, కుటుంబ సభ్యులకు, కేటాయించాలని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ జాన్ కలరేకల్ పేర్కొన్నారు, ఈ మేరకు ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు సేవలు అందించిన ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ఏ నీరజ, సబీనా, కేజీయ




విజయ్ కుమార్ లకు పదవి విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రదర్ జాన్ కలరేకల్ మాట్లాడుతూ.. లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు సేవలందించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా, తీర్చిదిద్దేందుకు కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. ఇంతటి సేవలు అందించి, పదవి విరమణ పొందడం కొంతమేరకు బాధ కలిగిందన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత హోదాలో కొనసాగడం గొప్ప విషయం అన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం లిటిల్ ఫ్లవర్ పాఠశాల గొప్పతనం అని ఆయన కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన నలుగురు ఉపాధ్యాయులను లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీపి, వైస్ ప్రిన్సిపల్ అపోలీ డిసోజా, కరస్పాండెంట్ బ్రదర్ జై కబ్ మతాలి కునాల్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజిత్, రమేష్, శ్రీధర్, దీప్తి దేశ్వాల్, అభిలాష్, నీతో పాటు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టులో తేలకముందే దోషిగా ముద్ర వేయడం నేరం: ఏ.ఎస్. పేట దర్గా పీఠాధిపతి కేసులో నెల్లూరు జిల్లా కోర్టు ఉత్తర్వులు

» సోషల్ మీడియా పోస్టులపై నెల్లూరు నాలుగవ అదనపు జిల్లా జడ్జి కీలక ఆదేశాలు.నేరం నిరూపణ కాకముందే దోషిగా చిత్రీకరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.
» ఏఎస్ పేట దర్గా పీఠాధిపతి కేసులో 'భారతీయ వెలుగు' ప్రత్యేక కథనం.
» శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా/ అనుమసముద్రంపేట , మార్చి 1 (భారతీయ వెలుగు – ప్రతినిధి):

రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ అంటే ఇతరుల వ్యక్తిత్వాన్ని కించపరచడం కాదని, కోర్టులో నేరం నిరూపణ కాకముందే ఒక వ్యక్తిని దోషిగా చిత్రీకరించడం చట్టరీత్యా నేరమని నెల్లూరు జిల్లా నాలుగవ అదనపు జిల్లా కోర్టు స్పష్టం చేసింది. ఏఎస్ పేట దర్గా వంశపారంపర్య సజ్జాదానషీన్-కమ్-ముతవల్లి షాగులామ్ నక్షబంద్ హాఫీజ్ పాషా గారు కోర్టుని ఆశ్రయించి సోషల్ మీడియాలో కొంతమంది తనపై దుష్ప్రచారం చేయడంపై తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, మానసిక ఆవేదనను అనుభవిస్తున్నానని కోర్టుని ఆశ్రయించడం జరిగింది.




**కేసు నేపథ్యం:**
వాది షాగులామ్ నక్షబంద్ హాఫీజ్ పాషా సమాజంలో ఎంతో గౌరవప్రదమైన ఆధ్యాత్మిక పదవిలో ఉన్నారు. అయితే, హైదరాబాద్‌లోని పోక్సో కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒక కేసును (ఎస్.సి.పి.సి నేమ్ .283/2023) సాకుగా చూపి, కొందరు వ్యక్తులు మరియు కొన్ని ఫేస్బుక్, యు ట్యూబ్ చానల్స్ ద్వారా ఆయనపై తీవ్రమైన దుష్ప్రచారం చేస్తున్నట్లు కోర్టు దృష్టికి వచ్చింది. ఆయన పై ఫోటోలు మరియు వీడియోలతో అసత్య ప్రచారాలు చేస్తూ,



డబ్బుల కోసం వేధిస్తున్నారని వాది తరపు న్యాయవాదులు కోర్టుకు ఆధారాలు సమర్పించారు.

**కోర్టు ఆగ్రహం :**
ఈ కేసును విచారించిన న్యాయమూర్తి, వాది సమర్పించిన 10 రకాల సోషల్ మీడియా స్క్రీన్ షాట్లను (ఎక్స్.ఎ 1) పరిశీలించారు. అనంతరం ఈ క్రింది సంచలన ఆదేశాలు జారీ చేశారు:
దోషిగా చిత్రీకరించకూడదు: కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు, నిందితుడిని ముందే దోషిగా నిర్ధారిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం "మీడియా ట్రయల్" కిందకు వస్తుందని, ఇది చట్టవిరుద్ధమని కోర్టు పేర్కొంది.
సోషల్ మీడియాపై ఉక్కుపాదం: ఫేస్‌బుక్, వాట్సాప్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో వాది ప్రతిష్టకు భంగం కలిగించేలా, ఆయనను దోషిగా చూపేలా ఎలాంటి ఫోటోలు, వీడియోలు లేదా కథనాలు ప్రచురించకూడదని ప్రతివాదులను మరియు వారి అనుచరులను, వారి ఏజెంట్లను హెచ్చరిస్తూ తదుపరి చర్యలకు ఆదేశించింది.
హెచ్చరిక: ప్రతివాదులు ఇకపై ఎలాంటి వేధింపులకు పాల్పడినా లేదా అసత్య ప్రచారాలు చేసినా అది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హెచ్చరించింది.

**దుష్ప్రచారం చేసేవారికి గట్టి సంకేతం:**
ఈ తీర్పు ద్వారా కోర్టు సమాజానికి ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఎవరైనా సరే, సోషల్ మీడియా వేదికగా ఒక వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేస్తూ, వారి నైతిక విలువలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చట్టం ఊరుకోదని ఈ తీర్పు నిరూపించింది. కేవలం కోర్టు కార్యకలాపాలను నిష్పక్షపాతంగా రిపోర్ట్ చేయడానికి మాత్రమే అనుమతి ఉంటుందని, అంతేకానీ వ్యక్తిగత దూషణలకు తావులేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు.
అందువల్ల, నెటిజన్లు మరియు మీడియా సంస్థలు ఇటువంటి సున్నితమైన అంశాలలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతోంది.
"గమనిక: కోర్టు ఉత్తర్వుల ప్రకారం, ఈ కేసులో వాదిని దోషిగా చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టినా, షేర్ చేసినా అది తీవ్రమైన చట్టపరమైన నేరం అవుతుంది."
నెల్లూరు జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తెలుసుకొని ఏఎస్పేట దర్గా పీఠాధిపతి గారిని వివరణ కోరగా, సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అందువల్ల చట్టపరంగా కోర్టుని ఆశ్రయించానని తెలిపారు. ఈ కోర్టు ఆదేశాలను అనుసరించి ఇకనైనా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు ఆపకుంటే ప్రతివాదులు, వారి ఏజెంట్లపై చట్టపరమైన సివిల్, క్రిమినల్ కేసులు మరియు కోర్టుదిక్కరణ కేసులు వేయవలసి వస్తుందని స్పష్టంగా తెలిపారు.

## ఫైర్ క్రేకర్ షాపులు తనిఖీ



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/బిక్కవోలు):**
బిక్కవోలు మండలంలో ఉన్న బాణసంచా (ఫైర్ క్రేకర్)షాపులు రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డిఎస్పి బి విద్య ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.డిఎస్పితో పాటు తనిఖీ లో అనపర్తి సిఐ సుమంత్, రాజమహేంద్రవరం డిటిసి ఇన్స్పెక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, బిక్కవోలు ఎస్ఐ వి రవిచంద్ర కుమార్, రెవెన్యూ, ఫైర్ అధికారులు పాల్గొని తయారీ దారులు, అమ్మకందారలకు ఏ విధమైన తయారీ,అమ్మకాలు జరగకూడదని ఆదేశించారు.అంతేగాక ఉత్తర్వులు వచ్చే వరకు ఆదేశాలు పాటించాలని నోటీసు అందజేశారు.

## దోస్త్ మేరా దోస్త్ పదవ తరగతి 1994 మిత్ర బృందం ఆధ్వర్యంలో శంకర్పల్లి చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ కు సన్మానం

**భారతీయ వెలుగు మార్చి 1**
శంకర్పల్లి మున్సిపల్ లో ఆదివారం నాడు దోస్త్ మేరా దోస్త్ 1994 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి మనలో ఒక్కొక్కరు ఒక రంగంలో తమ తమ స్థాయిలో గుర్తింపు చెందిన వారికి సన్మానం చేయడం జరిగింది 1994 బ్యాచ్ లో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా సాతప్రవీణ్ కుమార్ చైర్మన్ బాధ్యతలు చేపట్టినందుకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా భావించడం జరిగింది మరియు అదే ఎన్నికల్లో
1 వాడులో కౌన్సిల్గా ఎర్రోళ్ల ఆనంద్ గెలుపొంది నందుకు సన్మానం చేయడం జరిగింది మరియు చందిప్ప గ్రామంలో ఉప సర్పంచ్ గా గెల్పొందిన నర్సింలు మరియు సింగపురం గ్రామానికి చెందిన పోలీస్ డ్యూటీ చేసి ఖైదీలను ప్రాణాలకు తెగించి పట్టుకున్నందుకు అతనికి సన్మానం చేయడం జరిగింది. అలాగే సంతోష్ కుమార్ కూడా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిరియాల రామకృష్ణ బుల్కాపురం మహేందర్ రెడ్డి రాజు పంతులు అంజిరెడ్డి మంగల్ లక్ష్మణ్ తోట సంతోష్ సతీష్ కుమార్ రాజేశ్వర్గౌడ్ రాజు నాయక్నర్సింలు వెంకటేశ్వరరావు రాజశేఖర్ కృష్ణ యాదవ్ శ్రీరామ్ రెడ్డి ప్రభాకర్దోస్త్ మేర దోస్త్ బ్యాచ్ 1994 సభ్యులందరూ పాల్గొని వారి అభిప్రాయాలు తెలపడం జరిగింది






## మడికొండలో పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహణలో మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారిక వాహనాల ఇంధన అవసరాలను ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా సకాలంలో, నాణ్యమైన సేవలతో తీర్చనున్నట్లు వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయపాలన, సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత,అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, ఇండియన్ అయిల్ టెరిటోరియల్ ఇంచార్జ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మఠాలు, పీఠాలపై దాడులు సహించం

» వీహెచ్ పీ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి
» ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరిక
» మఠంపై దాడులకు దిగడం హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరచడమే..!
» స్వామీజీలను అవమానించేలా చర్యలు చేపట్టడం తీవ్ర అభ్యంతరకరమని ఆక్షేపణ
» పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను విడుదల చేయాలని డిమాండ్





**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 01:**
రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి గారితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మఠాలు, పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.
ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు.
శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు.
ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు.
స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు.
సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## విశ్వ గురువుగా భారతదేశాన్ని చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**ఆర్ఎస్ఎస్ పంచపరివర్తన**
**5 అంశాలు కీలకం**
**అఖిల భారత ధర్మజాగరణ ప్రముక్, ఆర్ఎస్ఎస్ ఆలే శ్యామ్ కుమార్ జీ**




**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/ వికారాబాద్ మార్చి:1,**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టత వ్యక్తుల సమావేశంలో ముఖ్య వక్తగా అఖిల భారత ధర్మజాగరణ ప్రముక్, ఆర్ఎస్ఎస్ ఆలే శ్యామ్ కుమార్ జీ పాల్గొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రసంలోని ఛాయా ఇన్ మినీ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రములో ఆలే శ్యామ్ కుమార్ జీ ప్రసంగిస్తూ ధర్మాన్ని పరిరక్షించే సమాజం సనాతన ధర్మభద్దులే అని యావత్ ప్రపంచ ప్రజలు గుర్తించారాని అన్నారు. విశ్వంలో ఏ దేశంలో అయినా చివరకు మిగిలేది ధర్మభద్ధమైన హిందూ సమాజమే నని, తాను చరిత్రలో ఇప్పటి వరకు జరిగిన సంఘటనలు ఋజువులు, నాసా పరిశోధకులు ప్రకటించిన పాలితలానే గుర్తు చేస్తున్నానని తెలిపారు. క్రిస్టియన్స్ మతం పుట్టి నాలుగు వందల సంవత్సరాలు అది ఓ వ్యక్తి ద్వారా ఏర్పడ్డ మతం అని యేసుక్రీస్తు ను ఆంగ్లేయులు అనుసరిస్తున్నారని, అంతకంటే ముందు 14 సంవత్సరాలు గా ఓ వ్యక్తి మొహమ్మద్ ప్రవక్త ను అనుసరించి ముస్లిమ్ మతంగా కొనసాగు తున్నట్లు,ఈ సమాజాలు నమ్మే ఖురాన్, బైబిల్ నందు పొందు పారచారు. కానీ హిందువులు అనుసరిస్తున్న ధర్మాన్ని హిందూ మతమని పరాయి మతాలు నామకరణం చేశాయి, తప్పా హిందువులు అనుసరిస్తుంది మతం కాదు అది ఒక ధర్మం, సత్యం, నిజం, ఏ పేరునా పిలిచినా ఈ సనాతన ధర్మాన్ని ఒక వ్యక్తి మొదలు పెట్టింది కాదు. సృష్టి ఏర్పడ్డ నుంచి ఎన్ని దాడులు జరిగినా ఇప్పటికి నిలబడింది. అందుకే దానికి ఆరంభం మాత్రమే అంతం లేదు అంటారు. మనకు ఓకే ఒక గ్రంథం కాదు పురాణాలు, హితిహాసాలు, గ్రంథాలు, మహా భారతం, భాగవతం, రామాయణం, భగవత్ గీత, కాలజ్ఞానం, పద్యం, గద్య వంటి వేల గ్రంథాలు కాలం అనుగుణంగా మారుతూ ధర్మభద్దంగానే సాటి సమాజాలను గౌరవిస్తున్నాము. చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో మతాలు, సమాజాలు వచ్చాయి, వెళ్లిపోయాయి. ఇప్పుడు ప్రపంచాన్ని భయం గుప్పిట్లోకి నెట్టే క్రిస్టియన్, ముస్లిమ్స్ మతాలు మరో 20 సంవత్సరాల లో తుడుచుకు పోతాయి. గ్రీకు, ఈజీప్ట్, పోర్చుగిస్ దేశాల పేర్లు మిగిలాయి వారు అనుసరించే ధర్మాలు అంతరించాయి. ఇంగ్లాండ్, అమెరికా దేశాల్లో సనాతన ధర్మమే వాస్తవికమని గ్రహించి హిందువులుగా మారుతున్నారు. రాజ్యాంగం లో పొందుపరిచిన ధర్మం, సమాజంలో లిఖించని ధర్మాలు కొన్ని ఉన్నాయి. ఈ రెండింటిని సమాతుల్యం చేసి బ్రతకడమే జీవితం హిందువులు మాత్రమే ధర్మం కాపాడుతారని ప్రపంచం గుర్తించిన కారణంగానే మన దేశ ప్రధానికి అన్ని దేశాల్లో గౌరవం లభిస్తుంది. హిందువులు ఎప్పుడు మా మతం గొప్పది పరాయి మతం చెడ్డది అని చెప్పరని, మతం మారమని ఎక్కడ సమావేశాలు నిర్వహించడం జరగదన్నారు. భారతదేశం లో కొనసాగుతున్న అన్ని మతాలకు చెందినవారు భారతీయులే ఒక్కప్పుడు హిందువులే పరాయి పాలకులకు భయపడి మారిన వారే అని అందరికి తెలిసిన నగ్నసత్యం దీన్ని దాపెడితే దగదన్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ముస్లిమ్ మతస్థులు ఘర్వాపసి ద్వారా వచ్చికూడా శాంతి మతస్థులు చంపుతారని ప్రాణ భయంతో ముస్లిమ్స్ గా బ్రతుకు తున్నరన్నారు. క్రిస్టియన్ మతస్తులు తిరిగి హిందువులుగా జీవనం సాగిస్తున్నట్లు ప్రకటించారు. 2047 నాటికీ భారత్ విశ్వగురు కావాలంటే ఆర్ ఎస్ ఎస్ తరఫున పంచపరివర్తన 5 అంశాలు సమాజంలో కి తీసుకెళు తుందని ప్రకటించారు.
1 .పర్యావరణ పరిరక్షణ
2.స్వదేశీ జాగరణ
3.సామాజిక సమరసత
4.కుటుంబ వ్యవస్థ
5.పౌర విధులు వంటివి మన భారతదేశాన్ని విశ్వగరువుగా తీర్చిదిద్దుతాయి, అదే లక్ష్యమని ఆలే శ్యామ్ కుమార్ జీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ చాలక సత్యనారాయణ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అనంత్ రెడ్డి, పురుషోత్తం, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 02, 2026

# రాజ్యసభ రేసులో వేం నరేందర్ రెడ్డి, !?

## - పేరు ను పరిశీలిస్తున్న ఢిల్లీ అగ్రనేతలు

గున్నాల అనిల్ రెడ్డి భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి

అపర చాణిక్యుడు... ,రాజకీయ దురంధరుడు,... ఓరుగల్లు ముద్దుబిడ్డ....మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే... , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సలహాదారుడు..., రేవంత్ రెడ్డి వెన్నంటు ఉండి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చిన మహోన్నత మైన వ్యక్తి వేం నరేందర్ రెడ్డి. ప్రతి విషయంలోనూ రేవంత్ రెడ్డికి వెన్నంటు ఉండి సలహాలు సూచనలు చేయడంతో పాటు తనకంటూ ఒక ముద్రను వేసుకున్నాడు. తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్న రెండిట్ లో ఒకటి రాజ్యసభ స్థానాము పై ఓరుగల్లు కాంగ్రెస్ నేతలు ఆశలు పెట్టుకుంటున్నారు. సామాజిక వర్గాల వారీగా తమకు అవకాశం వస్తుందనే ఆశతో ఏఐసీసీ, టీపీసీసీ అగ్రనేతలతో పాటు సీఎం వద్దకు దరఖాస్తుల వెల్లువ ల తో ప్రధానంగా ఉమ్మ డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు , సీఎం సలహాదారు డు వేం నరేంద్రరెడ్డితో పాటు మరికొందరి పేర్లు ప్రస్తావనలో ఉన్నాయి . కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు రాత్రి పగలు అని తేడా లేకుండా కృషి చేసిన వేం నరేందర్ రెడ్డి కి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో అత్యధికంగా కోరుతున్నారు. ఒకవేళ ఆయనకి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి పనిచేసినందుకు న్యాయం జరిగిందని , కార్యకర్తలు, నాయకులు సంతోషపడతారని ఎక్కడ చూసినా చర్చలు మొదలయ్యాయి. ఏ రోజు పదవులను ఆశించలేదు. పార్టీ విజయం కోసమే తన



తాపత్రయాన్ని శ్రమను ధారపోశారు. ఇప్పటికి సైతం కేవలం సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు గానే కొనసాగుతున్నారు కానీ తాను పదవి కావాలని ఆశించలేదు. ఇప్పుడైనా కాంగ్రెస్ అధిష్టానం ఆయన పట్టా శ్రమను గుర్తించి కనీసం రాజ్యసభ సీటు ఇస్తుందని నాయకులు కార్యకర్తలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాన్ని మట్టికర్పించే విధంగా తన చాకచక్యంతో అపరచానికుడిగా రాజకీయ దురంధరుడుగా పేరు తెచ్చుకున్నారు ఇలాంటి వ్యక్తికి రాజ్యసభ సీటు వస్తుందా రాదా అన్న దక్కుతుందా లేదా అన్న నిరాశతో ఎక్కడ చూసినా అనేక చర్చ జరుగుతోంది.సీఎం రేవంత్రెడ్డికి అత్యంత సన్నిహితడనే పేరు మినహా ఇప్పటి వరకు కాంగ్రెస్ లో ఎలాంటి పదవులు రాకపోవటంతో ఆయన అనుచరులు అసంతృప్తిగా ఉన్నారు.ప్రాతినిథ్యం దక్కేనా..?రాజ్యసభలో ప్రస్తుతం ఓరుగల్లు నుంచి ఏ ఒక్క నేత కూడా ప్రాతినిథ్యం వహించటం లేదు. గత టీడీపీ, బీఆర్ఎస్ హయాంలో గుండు సుధారాణి, బండా ప్రకాష్, రాపోలు నేతలు ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించారు.రాజ్యసభ తెరపైకి సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఓరుగల్లు నుంచి రాజ్యసభకు ప్రాతినిథ్యం దక్కేనా? ఓరుగల్లు నుంచి వేం నరేందర్ రెడ్డి పేరు, పరిశీలన లో ఉంది. దీంతో రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించే వారు ఉమ్మడి జిల్లా నుంచి లేకపోవటంతో వేం నరేంద్రరెడ్డి రాజ్యసభసీటు దక్కుతుందనే ఆశలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు..

# నేను మాట నిలబెట్టుకున్నా...కాంగ్రెస్ ను నిలదీయండి

- ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులేవి?
- హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్ ను మించిపోయిన రేవంత్ రెడ్డి
- గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గాంధీ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గు చేటు
- పంచాయతీ ఎన్నికలైన వెంటనే కేంద్రం గ్రామాలకు నిధులు మంజూరు చేసింది
- గ్రామాల అభివృద్ధి పనులకు నయాపైసా ఇయ్యని రాష్ట్ర ప్రభుత్వం
- వీళ్లా గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...
- గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సహకం అందజేసిన కేంద్ర మంత్రి

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి



రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఈరోజు ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ "భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా."అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా ఇయ్యలే."అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. "హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే... దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి. కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా."అని పిలుపునిచ్చారు."రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్దతిలో పైసలిచ్చేందుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే... గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం....గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది?"అని ఆ ప్రకటనలో విమర్శించారు.

# మహిళల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ





ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇలా ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5.664 కేజీల గంజాయి పట్టివేత..

- నలుగురు అరెస్ట్...
- మరో ఏడుగురుపై కేసు నమోదు.

దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎస్టిఎఫ్ ఎ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి నిర్వహించిన దాడుల్లో తనిఖీల్లో 5.564 కేజీల గంజాయి లభ్యమయింది. ఈ కేసులో రెండు టూ వీలర్స్ ని



నాలుగు మొబైల్స్ ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో శ్యామ్ సుశీల్ నటి కర్, రాజాసింగ్, కునాల్,సంతోష్ సింగ్ లను అరెస్ట్ చేశారు. వీరితోపాటు మరో ఏడుగురిపై కూడా కేసు నమోదు చేశారు. నిందితులు పరారులో ఉన్నట్లు తెలిపారు. నలుగురు నిందితులను గంజాయిని బైకులను దూల్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు.

# 545 గ్రాముల గంజాయి పట్టివేత..



రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సిబ్బంది కలిసి పెద్ద అంబర్పేట్ ప్రాంతంలోని కుట్లూర్ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నటువంటి వంశీ మోహన్ కుమార్ ను పట్టుకున్నారు. నిందితుడి వద్ద 545 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు వంశీ మోహన్ కుమార్ గంజాయిని ఒరిస్సా ప్రాంతం నుంచి తీసుకొస్తున్నట్లు పోలీసు ఎక్సైజ్ సిబ్బంది విచారణలో తేలింది. నిందితుడుతో పాటు ఒక టూ వీలర్ను పెద్ద అంబర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏ టీం సీఐ తెలిపారు.

## రోడ్డు భద్రత లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్: 506 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులపై కేసులు నమోదు

నగరంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టి, ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఫిబ్రవరి 27 మరియు 28 తేదీలలో రెండు రోజుల పాటు ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 506 మంది వాహనదారులు పట్టుబడ్డారు.

వాహనాల వారీగా వివరాలు: పట్టుబడిన వారిలో వివిధ రకాల వాహనదారులు ఈ క్రింది విధంగా ఉన్నారు:

ద్విచక్ర వాహనదారులు: 401
ఆటో రిక్షా (త్రీ-వీలర్) డ్రైవర్లు: 47
ఫోర్-వీలర్ మరియు ఇతర వాహనదారులు: 58

మద్యం స్థాయిల (దీూజ ూవజవక్శీం) వివరాలు:
తనిఖీల్లో వెల్లడైన మద్యం స్థాయిల ఆధారంగా నమోదైన కేసుల వివరాలు:
30-50: 104 కేసులు
51-100: 214 కేసులు
101-150: 105 కేసులు
151-200: 43 కేసులు
201-250: 24 కేసులు
251-300: 06 కేసులు
300 పైన: 10 కేసులు

వాహనదారులకు హెచ్చరిక:
మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం 'జీరో టాలరెన్స్' (వతీశీ ఑శీశ్రీవతీఏఅషవ) విధానాన్ని అనుసరిస్తుంది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేస్తున్నాము. రహదారి భద్రత విషయంలో ప్రజలు మరియు వాహనదారులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.

# సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం

**పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునేందుకు మాకెలాంటి భేషజాలు లేవు**

**మతాన్ని అడ్డు పెట్టుకొని మాపై ప్రతిపక్షాల దుష్ప్రచారం**

**పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ప్రభుత్వం: మంత్రి శ్రీధర్ బాబు**



కోకాపేట్లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఆదివారం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి... అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని అన్నారు. మా ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు విషయం తెలిసిన వెంటనే శారదా పీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమ రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాది బుల్డోజర్ సంస్కృతి కాదని, కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడటం చూసి ఓర్వలేకే కొందరూ మాపై కావాలనే బురద చల్లుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామని, తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

భారతీయ వెలుగు
సోమవారం మార్చి 02, 2026

# 16వ డివిజన్ మల్కాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చ్ 1**
16వ డివిజన్ మల్కాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గునుకుల దేవేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కాంతాల జగన్ రెడ్డి ,కార్పొరేటర్, గౌరవ సలహాదారులుగా కాంతాల ఇంద్రసేనారెడ్డి ,మాజీ సర్పంచ్, ఉపాధ్యక్షులుగా గునుకుల దేవేందర్ రెడ్డి, కాంతల కిషన్ రెడ్డి, కోశాధికారిగా కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులుగా కాంతల రమేష్ రెడ్డి, కాంతాల శ్రీకాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాసర్ల జితేందర్ రెడ్డి, కాంతాల కిషన్ రెడ్డి, నరహరి రాజిరెడ్డి లను 2026-28 రెండు సంవత్సరాల గాను కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ప్రకటించారు

# జిల్లా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ కి హాజరైన టీఎన్జీవో నాయకులు



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 1**
తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత కరీంనగర్ జిల్లా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ కి కరీంనగర్ ఉద్యోగ జేఏసీ చైర్మన్ టిన్జివో ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి ,జేఏసీ కన్వీనర్ టీజీవో ప్రెసిడెంట్ మడిపల్లి కాళిచరణ్ , టిన్జివో సెక్రటరీ లక్ష్మన్ రావు పాల్గొనడం జరిగింది .వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా .రఘుపతి రెడ్డి , జనరల్ సెక్రటరీ కమలాకర్ , కోశాధికారి విజయ్ భార్గవ,వైస్ ప్రెసిడెంట్ అజయ్, అశోక్ , జిల్లా వెటర్నరీ అధికారి కరీంనగర్ డా .లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ ని టీఎన్జీవో,టీజీవో అధ్యక్షులు కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో కరీంనగర్ కార్యదర్శి డా అరవింద్ రెడ్డి,కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల,పెద్దపల్లి జిల్లాల వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జిల్లాల వెటర్నరీ డాక్టర్స్ పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ ఎల్లయ్యకు ఘన సన్మానం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 01**





రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన పాతిపెల్లి ఎల్లయ్య రైస్ మిల్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు శనివారం స్థానిక సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్లయ్యకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సంఘానికి అధ్యక్షులుగా కొనసాగుతున్న ఎల్లయ్యకు డిప్యూటీ మేయర్ గా ఎన్నికై కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాతిపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ అందరి అభిమానంతోనే నాకు ఇంతటి గౌరవం దక్కిందని, మీ ఆదరాభిమానాలు ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. సంఘం అభివృద్ధికి, హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి శంకర్, సారయ్య, నక్క లక్ష్మణ్, బత్తుల ఓదెలు, పొచమళ్ళు, పోచం, ఓదెలు, మొగిలి, హకీమ్, కనకయ్య, రాజమల్లు, అట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# "వేద" ఆస్పత్రి ఫ్రీ క్యాంప్ గ్రాండ్ సక్సెస్

= పెద్ద సంఖ్యలో హాస్పిటల్ కు పేషంట్స్
= తగు వైద్యం చేసిన డాక్టర్లు సాయి నేత్ర నిఖిత దంపతులు





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:మర్చి 01**
జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు ఎస్బీఐ బ్యాంకు పక్కన 'వేద' కంటి, చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిలో ఆదివారం ఫ్రీ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన ప్రజల నుంచి వచ్చింది. కంటి, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్న వారికి ఉచితంగా ఓపీ చూసారు. సదరు ఆస్పత్రి డాక్టర్లు, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ టి.వెంకట్ సాయి నేత్ర ఎంబీబీఎస్ ఎంఎస్(ఆప్తమాలజీ), చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.నిఖిత దంపతులు క్యాంపులో పాల్గొన్నారు. కండ్లు ఎర్ర గా కావడం, కంటిలో నుంచి నీరు కారడం, గ్లకోమా, క్యాటరాక్ట్ వంటి తదితర సమస్యలున్న వారిని చూసి.. తగు ట్రీట్ మెంట్ ఇచ్చామని సాయి నేత్ర తెలిపారు. చెవి నొప్పి, చెవి అనారోగ్య సమస్యలు, ఎలర్జీ, వంటి అనారోగ్య సమస్యలున్న వారికి తగు ట్రీట్ మెంట్ ఇచ్చామని చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.నిఖిత పేర్కొన్నారు. ఈ క్యాంపు లో సుమారు 200 మంది వరకు ప్రజలు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరం శ్రీ గట్టు మల్లన్న స్వామి పెద్దపట్నం దాత: వేముల ప్రవళిక- అనిల్ రెడ్డి





**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మర్చి 01**
కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని ఇల్లంతకుంట మండలం రాచపల్లి మల్లన్న పల్లెలో ప్రసిద్ధి చెందిన శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ దేవతగా ప్రజల ఆరాధన పొందుతున్న గట్టు మల్లన్న స్వామివారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలు ప్రాంతీయంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.
ఫిబ్రవరి, 27 తేదీలలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు దృష్టి కుంభం కార్యక్రమంతో శుభారంభం పొందాయి. తెల్లవారుజామున ప్రత్యేక పూజలు, అర్చనలు, వేదమంత్రాల మధ్య స్వామివారికి అభిషేకాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపాకటాక్షాలను కోరుకున్నారు. ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకొని భక్తి గీతాలతో మారుమోగింది.
బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హోమాలు, ప్రత్యేక అలంకారాలు, రథోత్సవం, గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. సమీప గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.
మార్చి 15, 2026 నాడు పెద్దపట్నం అగ్ని గుండాలతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగియనున్నాయి. ఈ అగ్ని గుండాల కార్యక్రమం విశేషంగా నిర్వహించబడుతూ, భక్తులు నమ్మకంతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాలు, ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ సంవత్సరం శ్రీ గట్టు మల్లన్న స్వామి పెద్దపట్నం దాతలుగా మల్లన్న పల్లె వాస్తవ్యులు వేముల ప్రవళిక - - అనిల్ రెడ్డి దంపతులు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలకు సహకరించడం విశేషం. వారి సేవా భావాన్ని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.
భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

# కుమ్మరి కులస్తుల నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం

– హుజురాబాద్‌లో కుమ్మర్లకు అండగా నిలుస్తామని భరోసా --
– అంగడి సెంటర్‌లో కుండల విక్రయాలకు కృషి



**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ మర్చి 01**
హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన నూతన కౌన్సిలర్లకు ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బోర్నపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కులస్తుడు, నూతన కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్‌తో పాటు సింగాపూర్ గ్రామ వార్డ్ సభ్యుడు ఇజ్జిగిరి శ్రీనివాస్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజకీయ రంగంలో కుమ్మరి కులస్తులు వెనుకబడటం బాధాకరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షకు పైగా కుమ్మర్లు ఉన్నప్పటికీ తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి వృత్తి పరిరక్షణకు, వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ తరఫున హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడిదల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కుమ్మర్ల సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, హుజురాబాద్ పట్టణంలో కుమ్మర్ల భవనం నిర్మాణం, మౌలిక వసతుల సమస్యలు తదితర అంశాలపై వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రణవ్ బాబు త్వరలోనే ముఖ్యమంత్రికి నివేదిక పంపుతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.
అదనంగా, రుణ సదుపాయాల కోసం ఎంపీడీవో కార్యాలయం ద్వారా కుమ్మరి కార్పొరేషన్ లేదా శాలివాహన కార్పొరేషన్ పరిధిలో అందుబాటులో ఉన్న తాజా పథకాల వివరాలు సేకరించి అర్హులకు ప్రయోజనం కలిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.
హుజురాబాద్ పట్టణంలోని అంగడి సెంటర్ ప్రాంతంలో కుమ్మర్లు తమ కుండలు, మట్టివస్తువులు అమ్ముకునేలా ప్రత్యేక స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే అర్హులైన వృద్ధులు, చేతివృత్తిదారులకు సామాజిక భద్రత కింద పెన్షన్లు మంజూరు అయ్యేలా సంబంధిత అధికారులతో చర్చిస్తానని తెలిపారు.
హుజురాబాద్‌లో కుమ్మర్లకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి అండగా నిలుస్తానని సింగాపూర్ గ్రామ కుమ్మరి సంఘ సభ్యులకు కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఇజ్జిగిరి బిక్షపతి, సంఘ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆమె నేత్రాలను సజీవం..!

– భార్య మృతిలోనూ సమాజహితం...
– నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 01:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్టు జక్కం మారుతి సతీమణి ప్రేమలత (68) ఆదివారం తెల్లవారుజామున స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. భార్యను కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ సమాజానికి మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో మారుతి ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. మరణానంతరం తన భార్య నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించేలా ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ప్రేమలత నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన కార్నియాలను హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ అపారమైన వ్యక్తిగత దుఃఖంలోనూ నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన మారుతి కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రేమలత భౌతికంగా దూరమైనప్పటికీ, ఆమె నేత్రాలు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగునిస్తూ ఈ ప్రపంచాన్ని చూస్తూనే ఉంటాయని తెలిపారు.
నేత్రదానానికి సహకరించిన మారుతి కుమారులు సతీష్--సరిత, సురేష్--సంతోష్‌తోపాటు సోదరుడు జక్కం సత్యనారాయణ--జ్యోతి, అక్క గోపమ్మ-- శంకరయ్యలను అభినందించారు. మారుతి కుటుంబాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాధవరావు, సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, మామిడి కుమారస్వామి, సాగర్, దబ్బెట శంకర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి తదితరులు అభినందించారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా జీవితం కొనసాగుతుందనే సందేశాన్ని మారుతి కుటుంబం సమాజానికి అందించిందని పలువురు పేర్కొన్నారు.

# జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి

– ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు
– రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి...



**భారతీయ వెలుగు -హనుమకొండ:**
ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు, ఓసి ల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్ల తో ఫిబ్రవరి 23 న దేశ రాజధాని డిల్లీలో జాతీయ స్థాయి భారీ మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చామని ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి తెలిపారు. ధర్నాలో పాల్గొని విజయవంతం చేసి ఆదివారం హన్మకొండ కి చేరుకున్న పోలాడి రామారావు, గోపు జైపాల్ రెడ్డి లకు కు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ఓసి ఐకాస నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకుల తో కలిసి విలేకరులతో పోలాడి రామారావు , జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా పటిష్టంగాసంపూర్ణంగా అమలు చేయాలని, ఈడబ్ల్యూఎస్ కి కేటాయించగా మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే వెంటనే భర్తీ చేయాలని, ఈడబ్ల్యూఎస్ అర్హతకు 10 లక్షల రూపాయల వార్షిక ఆదాయ పరిమితిని విధించాలని, రైతు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతుల భాగస్వామ్యం ఉండే రైతు చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఢిల్లీలో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి భారీ మహా ధర్నాలోని డిమాండ్లను అనంతరం కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేరెంతవరకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వాలకు ఆరు నెలల గడువు ఇస్తున్నామని తక్షణమే డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు. అంతకు ముందు వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి నీ పోలాడి రామారావు , గోపు జైపాల్ రెడ్డి లు కలిసి మహాధర్నాలో చేసిన డిమాండ్లను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్ సలహా దారు రావుల నరసింహా రెడ్డి,ఉమ్మడి జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు రాయపాటి వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 01:** సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-03-2026 నుండి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**డీజే, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని తెలిపారు. అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.మైక్ సెట్ వినియోగానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నట్లు తెలిపారు.

ఈ నిషేధాజ్ఞలు కూడా 01-03-2026 నుండి 01-04-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ లో 01-03-2026 ఉదయం 6:00 గంటల నుండి 01-04-2026 ఉదయం 6:00 గంటల వరకు అమల్లో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# హన్మకొండ జిల్లాలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఇద్దరు యువకులు మృతి





**భారతీయ వెలుగు ప్రతినిధి కమలాపూర్ మర్చి 01**
ఖ హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండలం పరిధిలోని లక్ష్మీపురం గ్రామ చివర ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శనిగరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై తమ గ్రామం వైపు ప్రయాణిస్తుండగా, అనూహ్యంగా వాహనం అదుపు తప్పినట్లు స్థానికులు తెలిపారు. రహదారి పరిస్థితులు, అధిక వేగం లేదా ఇతర కారణాలు ఈ ప్రమాదానికి దారితీసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ దృశ్యం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు.
మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఒక్కసారిగా ఈ విషాద వార్త అందడంతో శనిగరం గ్రామంలో దుఃఖ ఛాయలు అలుముకున్నాయి. యువకుల అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.
ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను వెలికితీసేందుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు వాహనదారులకు సూచించారు.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన లక్ష్మీ రాజు యాదవ్‌కు ఘన సన్మానం



**భారతీయ వెలుగు వెల్దుర్తి--మాసాయిపేట ప్రతినిధి, మార్చి 1**
మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై పదవి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ రాజు యాదవ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో విజయాన్ని అందించారని తెలిపారు. "ఇందిరమ్మ పరిపాలనను మళ్లీ చూడాలనే ఆశయంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారు" అని అన్నారు.
గత పదేళ్లలో ప్రతిపక్షం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలలో ఒడిదుడుకులు సహజమని, ప్రతి అంశాన్ని విమర్శించడం సమంజసం కాదని ప్రతిపక్ష నాయకులకు పత్రికాముఖంగా సూచించారు.
అదేవిధంగా, గత పదేళ్ల పరిపాలనలో భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలపై ప్రజలు సమీక్షించి ఈసారి స్పష్టమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. అందుకే మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిందని, ఇది తెలంగాణ ఓటర్ల విజయం అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామ ఉపసర్పంచ్ పులెబోయిన గంగులు, వార్డు సభ్యులు అకుల రమేశ్, యు. యాదగిరి, చెర్ల దుర్గయ్య, బెస్త శ్రీశైలం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్యాట స్వామి, ఏ. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి.



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చ్ 1**
బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రస్థానం కొనసాగించి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి తెలిపారు. ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శాఖల సాంఘీక్ కార్యక్రమం నుస్తులాపూర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయత భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హేడ్గేవార్ కొందరు యువకులతో కలిసి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ ను ప్రారంభించారన్నారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం ""డాక్టర్ జి"గా ప్రసిద్ధి పొందిన హెడ్గే వార్ ఎంచుకున్న ఆశయమన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశ హితం కోసమే పనిచేసిందన్నారు. స్వాతంత్రానంతరం ఆర్ఎస్ఎస్ మూడు సార్లు నిషేధానికి గురైందని , మహాత్మా గాంధీ హత్య అనంతరం, ఎమర్జెన్సీ కాలంలో, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం నిషేధానికి గురైన సంస్థ శక్తి మంతమైందే తప్ప వెనుకంజ వేయలేదన్నారు. లక్షల శాఖలు నిర్వహిస్తూ తన భావజాలాన్ని దేశంలో మారుమూల ప్రాంతాల వరకు వ్యాపింప చేసుకుంటూ ముందు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ ఖండ, ఉపఖండ స్వయం సేవకులు సాంఘీక్ కార్యక్రమంలో పాల్గొని వ్యాయామం, క్రీడలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సమరసాత సహ కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, ఖండ కార్యవాహ, ఆవుల కుమార్ జి ,ధరిపెల్లి నరసింగరావు, కోయడ రవిచంద్ర,గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తిమ్మాపూర్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్..

**భారతీయ వెలుగు ప్రతినిధి మర్చి 01**

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చరిత్రలో ఒక మైలురాయి.
- త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.
- అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ వల్లే పేద వారి సొంతంటి కల నెరవేరుతుంది.





పేద వారి సొంతంటి కల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,ఇప్పటికే మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లలు మంజూరు అయ్యాయని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయించి అర్హులైన అందరికి ఇల్లు కేటాయిస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్న-రమేష్ లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇంటిని కూడా నిరుపేదలైన వారికి అందజేయలేదని,కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయింపుకు ముఖ్యమంత్రి,మంత్రుల సహకారంతో మరిన్ని ఎక్కువ ఇల్లులు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ సదానందం,మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లు గౌడ్,వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీ కోటాలో కోఆప్షన్ పదవి ఆశిస్తున్నా.. చోటు ఖాన్





**భారతీయ వెలుగు , అందోలు**
ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఇక్కడ మున్సిపల్ పాలకవర్గం సైతం కొలువుదీరింది. ఇక మిగిలిన కో ఆప్షన్ల మెంబర్ల కోసం ఎన్నికల అధికారులు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. కో ఆప్షన్ బరిలో ఉంటున్న చోటు మాత్రం నాకు అవకాశం కల్పించాలని. మంత్రి దామోదర రాజనర్సింహకు, విజ్ఞప్తి చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువ నాయకులు చోటు ఖాన్ మాట్లాడుతూ. ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా ఆర్థిక స్తోమత లేకపోయినా ఏ నాయకుడు గుర్తించకపోయినా తండ్రి లాంటి మంత్రి దామోదర రాజనర్సింహ, నా అన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు నాకు అండగా ఉన్నాడని నమ్ముకొని పార్టీకి సేవ కార్యక్రమాలు చేస్తూన్నా అని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నాకు ఆర్థిక స్తోమత లేకపోయినా దృఢ సంకల్పంతో ఆపదలో ఉన్నవారికి మంత్రి, వ్యక్తిగత సహాయకులతో పనులు చేయిస్తున్నానని. ఈసారి మైనారిటీ కోఆప్షన్ పదవి ఆశిస్తున్నాను. అని కాంగ్రెస్ పార్టీని, నమ్ముకున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాకు కోఆప్షన్ మెంబెర్ గా అవకాశం కల్పిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశరు. కో ఆప్షన్ ఇస్తే మాత్రం ఆ పదవికి, మున్సిపల్ అభివృద్ధికి బాటలు వేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న చోటుకు మంత్రి దామోదర రాజనర్సింహ న్యాయం చేయాలని కోరారు. మరి మంత్రి న్యాయం చేస్తాడా లేదా అనేది వేచి చూడాల్సిందే...!

# సైదాబాద్ గ్రామానికి చెందిన కూనమల్ల సరోజన భర్త మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 01**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన కూనమల్ల సరోజన పోలీస్ స్టేషన్‌కు హాజరై లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. తన రెండవ మరిది బుచ్చయ్య, అతని భార్య విజయ, వారి కుమారులు సాయికుమార్ సందీప్‌లతో ఇల్లు విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని ఆమె తెలిపారు. కుటుంబ ఆస్తి పంచాయితీ విషయంలో విభేదాలు తలెత్తడంతో గ్రామ పెద్దల సమక్షంలో చర్చ జరపాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.
ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తుండగా మాటామాటా పెరిగి ఉద్రిక్తత నెలకొన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చర్చ జరుగుతున్న సమయంలో ప్రత్యర్థి పక్షానికి చెందిన వారు ఆగ్రహంతో ప్రవర్తించి తనపై దాడి చేశారని, ఇంటి తలుపులు బలవంతంగా పగలగొట్టి లోపలికి ప్రవేశించి గృహోపకరణాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ ఘటనతో తాను భయాందోళనకు గురయ్యానని, తనకు మరియు తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.
ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించి సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.
ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కుటుంబ వివాదాలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే స్థాయికి వెళ్లకూడదని, శాంతి భద్రతలను భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దర్యాప్తు పూర్తయ్యాక వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కూడా అధికారులు తెలిపారు.

# అందోల్ జోగిపేట మున్సిపల్ మైనార్టీ కోఆప్షన్ పోటీలో చోటు ఖాన్

- వయసులో చిన్నోడు.. గుణంలో గుణవంతుడు.. ధనంలో మాత్రం పేదవాడు
- 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చోటు ఖాన్ సేవలు అమోఘం..
- అటు మంచిని మనసులో మంచి స్థానం.. ఇటు వైస్ చైర్మన్ గుండెల్లో తమ్ముడి స్థానం
- ఇరు వేళలో ఏ పదవి ఆశించలేదు.. ఈసారి కోఆప్షన్ పదవి ఆశిస్తున్న..
- మా తండ్రి దామోదర్ రాజనర్సింహ కరుణించి కోఆప్షన్ పదవి ఇస్తారని ఆశిస్తున్నా..
- జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకులు చోటు ఖాన్





భారతీయ వెలుగు మార్చి 1 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అందోల్. నియోజకవర్గం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల నగర మోగడంతో. ఆందోల్ జోగిపేట మున్సిపల్ కి సైతం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే జోరు హవా కొనసాగింది. మంత్రి దామోదర రాజనర్సింహ మాటకు కట్టుబడి పార్టీలో పలు సమావేశాలకు చోటు ఖాన్ ముందుండి తన వంతు సేవా కార్యక్రమంలో దూసుకెళ్తున్నాడు.

**కుటుంబ నేపథ్యం**

మైనార్టీ నిరుపేద కుటుంబంలో పుట్టిన చోటు ఖాన్ చిన్నవాడు.వీరు మొత్తం ఐదు మంది అన్నదమ్ములు.. వీరిలో రెండవ అతను అన్నయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇంట్లో చిన్నోడు అయినా చోటు కుటుంబ బరువు బాధ్యతలు ఒకవైపు..కాంగ్రెస్ పార్టీ బాస్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించిన బాధ్యతలు మరోవైపు సమర్థవంగా నిర్వహిస్తున్నారు.20 ఏళ్లుగా ఏ పార్టీని కాదని కాంగ్రెస్ నా పార్టీ అని నమ్ముకున్న నిజమైన కార్యకర్త ఎవరంటే చోటు ఖాన్ అని చెప్పవచ్చు. అప్పటి గులాబీ పార్టీ ఇతనిపై బెదిరింపులు కేసులు పెట్టిన చిన్నోడు అదరలేదు.. బెదరలేదు ధైర్యమే మా బాసు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అని ఖరా ఖండిగా చెప్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో 15వ వార్డు కు చెందిన చోటు ఖాన్ తన సొంత వార్డును కూడా కాదని.. గత 17 వార్డు కాంగ్రెస్ డైనమిక్ కౌన్సిలర్ చిట్టిబాబు తనకు తన అప్పజెప్పిన పనులు అన్ని విధాలుగా చూసుకున్నారు.

అప్పటికే అప్పటికే 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబుతో శభాష్ అనిపించుకున్నారు ఇటు చిట్టితో ఉండి ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 15వ వార్డు నుండి చిట్టిబాబును భారీ మెజార్టీతో గెలిపించడంలో ఇతని పాత్ర కీలకంగా ఉందని చెప్పవచ్చు.కౌన్సిలర్ చిట్టిబాబు ముద్దుగా తమ్ముడు చోటు ఎక్కడ అనగానే క్షణాల్లో వాలి పోతాడు.. సేవా కార్యక్రమంలో ముందుండి అన్ని పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. చోటు మాత్రం ఇప్పటికీ ఏ చిన్న పోస్ట్ ఆశించలేదు కారణం టాలెంట్ ఉన్న.. ఆర్థిక స్తోమత లేదు... కానీ నాకు మా తండ్రి లాంటి దామోదర్ రాజనర్సింహనే నాకు అండదండ కొండంత బలం అంటున్నాడు.

**ఈసారి మైనార్టీ కోటాలో కోఆప్షన్ ఆశిస్తున్నా.. :-చోటు ఖాన్**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది ఇక్కడ మున్సిపల్ పాలకవర్గం సైతం కొలువుదీరింది ఇక మిగిలిన కో ఆప్షన్ల మెంబర్ల కోసం ఎన్నికల అధికారులు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. కో ఆప్షన్ బరిలో ఉంటున్న చోటు మాత్రం నాకు అవకాశం కల్పించాలని మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేస్తున్నాడు. ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో గత 20 ఏళ్లుగా ఆర్థిక స్తోమత లేకపోయినా ఏ నాయకుడు గుర్తించకపోయినా తండ్రి లాంటి మంత్రి దామోదర నాకు అండగా ఉన్నాడని నమ్ముకొని పార్టీకి సేవ కార్యక్రమాలు చేస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా చోటు ఆర్థికంగా తన స్తోమత లేకపోయినా దృఢ సంకల్పంతో ఆపదలో ఉన్నవారికి మంత్రి, వ్యక్తిగత సహాయకులతో పనులు చేయిస్తున్నాడు. ఈసారి మైనారిటీ కోఆప్షన్ పోటీలో నేను ఉన్నాను. నా తండ్రి మంత్రి దామోదర పార్టీని నమ్ముకున్న నిరుపేద కుటుంబానికి చెందిన నాకు కోఆప్షన్ మెంబెర్ గా అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్న అని చోటు అన్నారు. మరి కోఆప్షన్ మెంబర్ల ఎన్నికల్లో మైనార్టీ యువజన నాయకులు కౌన్సిలర్ చిట్టిబాబు నా తమ్ముడు చోటు ఖాన్ కు కో ఆప్షన్ పదవి అవకాశం మంత్రి దామోదర రాజనర్సింహ కల్పించి వారి కుటుంబంతో పాటు సేవకుడైన చోటుకి కో ఆప్షన్ పదవి ఇచ్చి న్యాయం చేస్తారని మేమందరం ఆశిస్తున్నాం అన్నారు.చోటుకు కో ఆప్షన్ ఇస్తే మాత్రం ఆ పదవికి, మున్సిపల్ అభివృద్ధికి బాటలు వేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన చోటు అన్నారు. కన్నతల్లికి చేసిన సేవ లాగే 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న చోటుకు మంత్రి దామోదర రాజనర్సింహ న్యాయం చేయాలని పట్టణ మైనార్టీ నాయకులు కౌన్సిలర్లు కోరుతున్నారు మరి మంత్రి న్యాయం చేస్తాడా లేదా అనేది వేచి చూడాల్సిందే...!

# మహనీయుల జ్ఞాపకార్థం జలదానం:

## రామ్ చంద్రపూర్ లో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

షాద్ నగర్, మార్చి 01 (భారతీయ వెలుగు ):

ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహం తీర్చడమే పరమావధిగా, సామాజిక దృక్పథంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుందని నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల్ పరిధిలోని రామ్ చంద్ర పూర్ చౌరస్తాలో, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి తన తండ్రి కీ.శే. మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సేవా దృక్పథంతో రవీందర్ రెడ్డి కుటుంబం చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు

"ప్రపంచంలో అన్ని దానాల కంటే జలదానం అత్యంత పవిత్రమైనదని నీరు జీవకోటికి ఆధారం. ఈ కఠినమైన వేసవిలో రహదారులపై ప్రయాణించే వారు, వృద్ధులు, కార్మికుల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని.వారు తెలిపారు





మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి కీ.శే. మధుసూదన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఆయన జ్ఞాపకార్థం ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేసవి కాలం ముగిసే వరకు నిరంతరాయంగా చల్లని తాగునీరు అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తనయుడు రామకృష్ణ, ఉమెంతలా సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు గోపాల్, కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, రేగడిచిలుకమర్రి సర్పంచ్ శ్వేతా శివకుమార్ రెడ్డి, ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు, ఉపసర్పంచ్ అలీం. బంధులాల్, బాబూరావు, నరసింహారెడ్డి, నర్సింలు, బుచ్చయ్య, రాజా రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, దర్గా రామచంద్రయ్య, గోపాల్ నాయక్, కుమార్, సురేష్, బాల్రాజ్, చంద్రశేఖర్, నర్సింలు గౌడ్.

వేణుగోపాల్, బైరంపల్లి యాదయ్య, రవీందర్ గౌడ్, రాములు, వార్డు మెంబర్లు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

భారతీయ వెలుగు పరిగి

పరిగి పట్టణంలో శ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో కొనసాగుతున్న 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం భక్తి శ్రద్ధలతో సాగింది.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి స్వామివారి కళ్యాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు పరిగి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఎంతో వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, హనుమంతు ముదిరాజ్, లాల్ కృష్ణ ప్రసాద్,బాదాం శ్రీనివాస్,గనేమోని శ్రీనివాస్, శశికళ ఆనందం,రవి కాంత్ రెడ్డి,పాలాది శ్రీనివాస్, డాక్టర్.జి.నరేందర్, రామకృష్ణారెడ్డి, జగన్, బుర్కని బాలకృష్ణ, విద్యాసాగర్, అభిరాం పంతులు,నిఖిల్ రెడ్డి,చిన్న నరసింహులు, మహేష్ కుమార్, యాదయ్య యాదవ్,రాజా పుల్లారెడ్డి,గొల్ల మల్లేష్ యాదవ్, కొమిరే రామచంద్రయ్య, జరుపుల శ్రీనివాస్ మాణిక్యం, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా మాన్ననలు పొందాలి

**పాలకులు చిత్తశుద్ధితో పని చేయాలి**

**ప్రముఖ సంఘసేవకులు కట్టే నాగేష్ పటేల్**

**గ్రామ పాలకవర్గానికి సన్మానం**



భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 01,

చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో నూతనంగా ఎన్నికై న గ్రామ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రజల మన్ననలు పొందాలని గజ్వెల్ ప్రముఖ సంఘ సేవకులు కట్టే నగేష్ పటేల్, అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాయలంలో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ, సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సిములు, ఉప సర్పంచ్ అన్నం మల్లేష్ ను వార్డ్ మెంబెర్స్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం తాను మాట్లాడుతూ.సర్పంచ్ లు తమ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ

.గ్రామాన్ని అభివృద్ధి చేయాలాన్నారు,ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ వార్డ్ మెంబెర్స్, నాయకులు బాసా రాజు, అక్బార్,శోభన్, ఆనందాస్ ఆంజనేయులు, మైసరి దుర్గయా, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి**





భారతీయ వెలుగు మార్చి 1 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి

సదాశివపేట మండలం

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇలా ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా.!




**ఏరులై పారుతున్న మద్యం**
**జోరుగా మద్యం విక్రయాలు**
**పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం**
**టార్గెట్ల పేరుతో గల్లీలోనూ బెల్ట్ షాపులు**
**మూడు గ్లాసులు ఆరు సీసాలు..**
**విచ్చలవిడిగా అమ్మకాలు**
**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**
**ఊరూరా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు...!**
**గ్రామానికి నాలుగైదుకు పైగానే...!**
**ఎక్సైజ్ అధికారుల కళ్ళకు మాస్కులు..!**
**బెల్ట్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలి అంటున్న ప్రజలు**
**మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు**

భారతీయ వెలుగు మార్చి 1 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
అందోల్ నియోజకవర్గం మండలం లో ఊరూ వాడా బెల్టు జోరు సాగుతోంది. మద్యం ఏరులైపారుతోంది. గుడికి బడికి తేడా లేకుండానే బెల్టుషాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగుతోంది. ఇక వైన్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం విక్రయించడంతో పాటు అధిక రేట్లకు అమ్మకాలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బెల్టుషాపు లేకుండా చేస్తామమని హామీ ఇచ్చారు. అయితే మద్యం షాపుల యాజమానులకు టార్గెట్లు పేరుతో గల్లీకో బెల్టుషాపులను నిర్వహిస్తూ పగలు, రాత్రి తేడా లేకుండా ఒక్కొక్క మద్యం బాటిల్పై అదనంగా రూ.40 నుంచి 60 వసూలు చేస్తూ మందు బాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. దీనితో బెల్టుషాపుల దందా మూడు బాటిల్లు, ఆరు కాసులుగా తయారైంది. బెల్టుషాపులను అడ్డుకోవాలసిన ఎక్సైజ్ అధికారులుపట్టినట్లు వ్యవహరిస్తున్నారు
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో మూడు పూలు ఆరు కాయలుగా మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. ఊరు రా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లావెలుస్తున్నాయి.
సామాన్యలు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు.







ఆందోల్ నియోజకవర్గం పరిధి అల్లాదుర్గం మండల గ్రామాల్లలో చిల్వర్, మందాపూర్, గడి పెద్దాపూర్,చేవెళ్లే అల్లాదుర్గం గ్రామం చుట్టుపక్కల తాండాలలలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల దందా మూడు బాటిల్లు ఆరు కాయలుగా తయారైంది ఈ దందా అధికారుల కనుసైగల్లోనే దర్జాగా సాగుతుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అధికారులకారుల కనుసైగల్లోనే ఈ తంతు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు అల్లాదుర్గం మండలంలో గ్రామానికి నాలుగు ఐదు బెల్ట్ దుకాణాలు కొనసాగుతున్నాయి.



అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని తెలుస్తోంది. ప్రతి నెల మడుపులు అందడం తో వారు బెల్టు దుకాణాలపై దృష్టి సారించలేరని వృద్ధిమౌతుంది.
గ్రామాల్లో బెల్టు షాపు లు అందుబాబులో ఉండడంతో పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన కూలి డబ్బులతో మద్యం తాగుతూ సంసారాలను పాడు చేసుకుంటున్నారు. సంపాద మద్యనికి చేస్తున్నడంతో వారి కుటుంబాలు వస్తుయించాల్సిన పరిస్థితులు కొంటున్నాయి మధ్యానికి బాసినలైన కొందరు ఏ పని చేయకుండా ఉదయానే బెల్టు షాపులకు చేరుకొని ఉద్దెర పెట్టి అప్పుల పాలు అవుతున్నారు.

### పేరుకే కిరాణం. అమ్మేది మద్యమే..

అనేక మంది పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బస్టాండ్ లలోనే బెల్టు షాపులు నిర్వహిస్తుండటం రాత్రి అయితే పండగ
వాతావరణంలా కనపడుతూ చుట్టు పక్కల ఉన్న కాలనీవాసులకు కూడా ఇబ్బందులు తరిత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇ గ్రామల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జు పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు చాలా ఉన్నాయి. మద్యం మత్తులో అక్కడ ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు వివిధ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
మరికొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో రెట్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గరగానే కట్టులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో మహారాష్ట్ర నుంచి కల్తీ మద్యం తెప్పించి అమ్ముతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

బెల్టు షాపులను ఆరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శలు నెల్లువెత్తుతున్నాయి గ్రామాల్లో ఎన్ని బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు అనే పూర్తి సమాచారం ఎక్సైజ్ వద్ద ఉప్పటివరకు ఏ పావుపై తీయుకోవడంతోనే మోదీ మోడనట్టు వ్యవవాదిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందింది. వెలుస్తున్న బెల్టు షాపులను నియంత్రించాల్సిందిగా పలువురు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కర్ణాటక గ్రామంలో 'ఖమేనీ' పర్యటించిన వేళ!



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన మద్దతుదారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. భారత్‌లోనూ పలు ప్రాంతాల్లో ఆయన మద్దతుదారులు సంఘీభావంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటకలోని ఓ గ్రామం కూడా శోకసంద్రంలో మునిగిపోయింది. దాదాపు నలభై ఏళ్ల కిందట ఖమేనీ ఆ గ్రామంలో పర్యటించడమే ఇందుకు కారణం.
చిక్కబళ్లాపుర జిల్లాలోని అలీపుర జనాభా దాదాపు 30 వేలు. వీరిలో ఎక్కువ మంది షియా ముస్లింలు. దీన్ని 'మినీ ఇరాన్'గా అభివర్ణిస్తుంటారు. 1986లో ఖమేనీ భారత్‌లో పర్యటించగా.. ఆ సందర్భంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆయన అలీపురను (ఖష్టుఎవఅవఆ జఅంట్వస ౨ాశ్రీఅజూబతీు) సందర్శించారు. స్థానిక ప్రజలతోపాటు మత పెద్దలతో ముచ్చటించారు. ఆ తర్వాత ఆయన గౌరవార్థంగా స్థానికంగా ఓ ఆసుపత్రిని నిర్మించారు. ఇలా ఇరాన్‌తో ఈ గ్రామానికి బలమైన సాంస్కృతిక సంబంధాలు ఏర్పడ్డాయని స్థానికులు పేర్కొన్నారు. అనేక కుటుంబాలు ఉన్నత చదువుల కోసం ఇరాన్ వెళ్లడంతోపాటు కొందరు అక్కడే ఉద్యోగాలు చేస్తూ స్థిరపడినట్లు తెలిపారు.
ఖమేనీ మృతి.. కచ్చితంగా బదులు తీర్చుకుంటాం: ఇరాన్ హెచ్చరిక
తాజాగా అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ ఖమేనీ మృతి చెందారనే వార్తతో అలీపురవాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. సంఘీభావంగా గ్రామంలో మూడు రోజులపాటు సంతాప దినాలను ప్రకటించారు. దుకాణాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. అన్ని రకాల వేడుకలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని ప్రకటించారు.

### కశ్మీర్‌లోనూ..

భారత పర్యటన సందర్భంగా ఖమేనీ కశ్మీర్‌లోనూ పర్యటించారు. శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. 15 నిమిషాల ప్రసంగం స్థానిక ముస్లిం వర్గాల్లో కీలక మార్పు తెచ్చిందని ఆ వర్గ ప్రజలు విశ్వసిస్తారు. ఖమేనీ భారత్‌లో పర్యటించేనాటికి ఇంకా ఇరాన్ పాలనా బాధ్యతలు స్వీకరించలేదు. అయితే, 2012లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ టెహ్రాన్ పర్యటన సందర్భంగా తన భారత పర్యటన గురించి సుప్రీం లీడర్ ఖమేనీ గుర్తు చేసుకున్నట్లు సమాచారం.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు..
# 400లకు పైగా విమానాలు రద్దు..!



దిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయెల్ సహా పలు దేశాలు తమ గగనతలాలను మూసివేశాయి. ఈ నేథ్యంలో దేశవ్యాప్తంగా ఆదివారం 444 విదేశీ విమానాలను రద్దు చేసే అవకాశం ఉందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎన్ని విమానాలు రద్దవ్వనున్నాయి, ఎన్ని ఆలస్యమవ్వనున్నాయనే విషయంపై విమానయాన సంస్థల అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఫిబ్రవరి 28న 410 దేశీయ విమానాలను రద్దు చేసినట్లు వెల్లడించింది. విమానాల రద్దు నేపథ్యంలో విమానాశ్రయాల్లోని టెర్మినల్స్ వద్ద ప్రయాణికులకు సహకారం అందించేందుకు, క్రౌడ్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు పలువురు సీనియర్ అధికారులను నియమించినట్లు విమానయాన శాఖ తెలిపింది. ప్రయాణికుల ఫిర్యాదులను నమోదు చేయడానికి తాము ఏర్పాటు చేసిన డిజిటల్ ఫిర్యాదుల పరిష్కార వేదిక 'ఎయిర్‌సేవ'కు 216 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. వాటిలో 105 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.

### నాగ్‌పుర్‌లో భారీ పేలుడు

ప్రయాణికుల భద్రత, కార్యాచరణ నిబంధనలను కచ్చితంగా పాటించేలా విమానయాన సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (ణ+జూా) వెల్లడించింది. విమానాల మళ్లింపులు, రద్దు నేపథ్యంలో ప్రయాణికులకు తగిన సదుపాయాలు కల్పించాలని దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు సూచించినట్లు తెలిపింది. మరో వైపు ఆదివారం సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను రద్దు చేసినట్లు దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా ప్రకటించింది. వీటిలో లండన్, షికాగో, టొరంటో, న్యూయార్క్, పారిస్ వంటి నగరాలు ఉన్నట్లు తెలిపింది. దోహా నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను రద్దు చేసినట్లు ఖతార్ ఎయిర్‌లైన్స్ ప్రకటన విడుదల చేసింది.

### విదేశీయులకు హోం మంత్రిత్వ శాఖ అడ్వైజరీ

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని విదేశీయులకు అడ్వైజరీ జారీ చేసింది. భారీగా విమానాలు రద్దవుతోన్న నేపథ్యంలో ప్రయాణాలకు అంతరాయం కలిగిన విదేశీయులు సమీపంలోని విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి సహాయం తీసుకోవాలని సూచించింది. భారత్‌లో తమ వీసాలను పొడిగించుకోవడానికి, క్రమబద్ధీకరించుకోవడానికి అవసరమైన సహాయాన్ని అధికారులు అందిస్తారని తెలిపింది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
సోమవారం మార్చి 02, 2026

# పంచుతూ పెరుగుదాం!

పొదుపులోని కొద్ది మొత్తం... ఓ ఔత్సాహిక మహిళా వ్యాపారికి మదుపుగా మారితే, వేతనంలోని ఒక్క శాతం ఓ అమ్మాయి చదువుకి ఉపకార వేతనంగా అందితే... అద్భుతమే కదూ! మన నైపుణ్యం నిరుద్యోగ యువతికి పాఠమైతే, అనుభవం యువ ఉద్యోగినులకు మార్గనిర్దేశమైతే ఎంతటి మార్పుని చూస్తాం.

పొదుపులోని కొద్ది మొత్తం... ఓ ఔత్సాహిక మహిళా వ్యాపారికి మదుపుగా మారితే, వేతనంలోని ఒక్క శాతం ఓ అమ్మాయి చదువుకి ఉపకార వేతనంగా అందితే... అద్భుతమే కదూ! మన నైపుణ్యం నిరుద్యోగ యువతికి పాఠమైతే, అనుభవం యువ ఉద్యోగినులకు మార్గనిర్దేశమైతే ఎంతటి మార్పుని చూస్తాం. అందుకే ఈ ఏడాది 'గివ్ టు గెయిన్' అన్న థీమ్‌ని ఎంపికచేసింది 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' నిర్వాహక సంస్థ.




మానవ జాతి మనుగడకి మహిళే కీలకం. పిల్లల్ని కనేదీ, పెంచి పెద్ద చేసేదీ, ఇంట్లో పెద్దల బాధ్యత మోసేదీ మనమే. అయినా, తరాలుగా వివక్షని ఎదుర్కొంటున్నాం. చదువుల్లో కొలువుల్లో వేతనాల్లో ఇంకా వెనకబడే ఉంటున్నాం. దీన్ని అడ్డుకోవాలంటే...

## మనం ఏం చేయాలి?

ఇవ్వడం అంటే కేవలం డబ్బు రూపంలోనే అన్నది కాదు, ఎన్నో రూపాల్లో ఉంటుంది. సాటి మహిళకు గౌరవం, గుర్తింపు, ఉనికి, పెట్టుబడి, న్యాయం, వనరులు, మద్దతుగా గొంతు, రక్షణ, సమయం, మెంటారింగ్... ఇలా ఎన్నో చేయొచ్చు. ముఖ్యంగా మహిళలపైన ఉండే చిన్నచూపు పోగొట్టాలి. వివక్షను ప్రశ్నించాలి. లైంగిక హింసనీ ట్రాఫికింగ్‌నీ అడ్డుకోవాలి. మహిళల విజయాలను కొనియాడాలి

విజ్ఞానాన్ని పంచుకుని, ఆ రంగంలో అమ్మాయిల్ని ప్రోత్సహించడం, అవకాశాలు కల్పించడమూ గొప్ప విషయమే.

ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రపంచవ్యాప్తంగా మహిళాభివృద్ధికి పనిచేస్తున్నాయి. ఆ సంస్థలకు ఆర్థిక మద్దతు ఇవ్వొచ్చు. విరాళాల సేకరణలో భాగం కావొచ్చు. ...ఇలా ఇంట్లో, ఆఫీసులో, సమాజంలో సాటి మహిళకు అండగా ఉన్నప్పుడే లింగ సమానత్వం, సాధికారతను సాధించగలం. మహిళ- ప్రగతి అంటే ఆమె ఒక్కరిదే కాదు... కుటుంబం ఆనందంగా ఉంటుంది. పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. దేశం ఆర్థికంగా బలపడుతుంది. అందుకే, మనకోసం మనం చేయీచేయీ కలుపుదాం... కలిసి ఎదుగుదాం.

## ఇది అందరి బాధ్యత!

ప్రపంచ వెనకబాటుకి కారణం సంపద, విజ్ఞానం, వనరులు లేక కాదు... అవి కొందరి దగ్గరే ఉండిపోవడంవల్ల. ముఖ్యంగా ఇవి మహిళలకు దూరంగా ఉన్నాయి. ఆకాశంలో సగంగా ఉన్న మహిళలకు అవకాశాల్లో మాత్రం పావు వాటా కూడా దక్కడంలేదు. అందుకే, విద్య, ఉద్యోగం, నాయకత్వం... ఎక్కడ చూసినా ప్రాతినిధ్య తూకంలో తేలిపోతున్నారు. పర్యవసానంగా వాళ్లు మాత్రమే కాదు, మొత్తంగా మానవాళి వెనకబడుతోంది. దీనికి పరిష్కారమే 'గివ్ టు గెయిన్'.

విమెన్ పెనాల్టీ, మ్యారేజ్ పెనాల్టీలు మహిళల కెరియర్‌కు ఆటంకం కలిగించకుండా వెసులుబాటు కల్పించాలి.

చదువు, ఉద్యోగం, లక్ష్యం, డ్రెస్సింగ్... అన్నింటినీ గౌరవించాలి.

మహిళల పనికి సమాన వేతనం, విలువ లభించడం లేదు. ఈ అసమానత్వం వాళ్లను ఆర్థికంగా ఎదగనీయకుండా ఆపుతోంది. దాంతో కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఒకరిపైన ఆధారడాల్సి వస్తుంది. తక్కువ వేతనంవల్ల పనిచేస్తున్నప్పుడే కాదు, రిటైర్మెంట్ తర్వాతా సామాజిక భద్రత ఉండదు. రక్షణ, భద్రత లేకపోవడంవల్ల చాలామంది మహిళలు కలలు కనడమే మానేస్తున్నారు. లక్ష్యాల్ని కుదించుకుంటున్నారు. అలా కానివ్వకుండా భరోసా కల్పించాలి.

మహిళల నాయకత్వంలో కంపెనీలు ఎక్కువగా విజయవంతం అవుతున్నాయని అధ్యయనాలూ చెబుతున్నాయి. అందుకే ఆమెకు వనరులు కల్పించాలి. శిక్షణ ఇవ్వాలి, వర్క్‌షాపులు నిర్వహించాలి, ధైర్యంగా మాట్లాడనివ్వాలి. అభిప్రాయాలకి విలువనివ్వాలి. ఆమె నైపుణ్యాల్ని, నాయకత్వాన్ని ప్రశంసించాలి. ఇంట్లో, పని ప్రదేశంలో, సామాజికంగా... ఒకచోటని కాదు, వీలున్న ప్రతిచోటా వ్యక్తులు, సంస్థలు, సామాజిక బృందాలు మహిళలకు అండగా ఉండాలి. హక్కులకోసం, న్యాయం కోసం నిలబడాలి. అప్పుడే మహిళకు సరైన గుర్తింపు, గౌరవం, సమన్యాయం దక్కినట్లు.



అంతేనా.. 'ప్రేమ ఇచ్చిన ప్రేమ వచ్చును' అన్నట్టుగా మహిళాభివృద్ధికి చేసే సాయం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తిరిగి సమాజానికే లబ్ధి చేకూరుస్తుంది. అవును మరి... విద్యతో ఆమె ఎదుగుతుంది, అవకాశం ఇస్తే ఆమెలోని సృజన బయటపడుతుంది. సమాన హోదాని కల్పిస్తే సంపదని సృష్టిస్తుంది... అలాంటి సమాజంలో... ప్రత్యేకంగా మహిళా దినోత్సవాల అవసరమే ఉండదు. ఏమంటారు? ఇవ్వడానికైనా, తీసుకోవడానికైనా చేతులు చాపుతాం. మనసారా ఇస్తున్నట్టు గుండెలమీద చేయిపెడతాం. ఇలాంటి పోజులతో ఫొటో దిగి... 'గివ్ టు గెయిన్' ఉద్దేశం మరింత మందికి చేరువయ్యేలా మీ వంతు ప్రయత్నించండి.

మెరుగైన సమాజం చూడాలని...

'దాతృత్వం వెనక ఉద్దేశం చాలా ప్రధానం. మన సమాజంలో అవకాశాల లేమిని చిన్నప్పట్నుంచీ గమనిస్తూ వచ్చా. దాంతో ఇవ్వాలనే భావన నా జీవితంలో చాలా చిన్న వయసులోనే మొదలైంది. అవకాశం రాగానే మొదట అమ్మాయిల చదువులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాను. దేశంలో సగం మంది అవకాశాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యతోపాటు తాగునీరు, పర్యావరణం, సమన్యాయం, కళలు, సంస్కృతి తదితర రంగాలపైన దృష్టి పెట్టా. సమాజంలో బలహీన వర్గాలకు శక్తిసామర్థ్యాలను అందించి తమ సమస్యల్ని వాళ్లే పరిష్కరించుకునేలా చేస్తున్నా. మీ సమయం, ప్రతిభ, హృదయాన్ని సమాజానికి కేటాయించడంకంటే విలువైనదేదీ ప్రపంచంలో లేదు.

# రగ్బీనే చిరునామాగా మార్చుకుని..!

పుస్తకాలతో కాకుండా... బతుకు పోరాటల మధ్య పెరిగిన అమ్మాయి మీరారాణి హెంబ్రమ్. మట్టి దారుల్లో పరుగెడుతూ ఎప్పటికైనా జాతీయ జెర్సీని ధరించాలని కలలు కంది. సౌకర్యాలు, మద్దతు లేకపోయినా... ఉన్న కొద్దిపాటి ప్రోత్సాహంతోనే అంతర్జాతీయ స్థాయిలో మెరిసి తన ప్రతిభను చాటుకుందీమె.

పుస్తకాలతో కాకుండా... బతుకు పోరాటల మధ్య పెరిగిన అమ్మాయి మీరారాణి హెంబ్రమ్. మట్టి దారుల్లో పరుగెడుతూ ఎప్పటికైనా జాతీయ జెర్సీని ధరించాలని కలలు కంది. సౌకర్యాలు, మద్దతు లేకపోయినా... ఉన్న కొద్దిపాటి ప్రోత్సాహంతోనే అంతర్జాతీయ స్థాయిలో మెరిసి తన ప్రతిభను చాటుకుందీమె.

ఒడిశా రగ్బీ రాణిగా గుర్తింపు తెచ్చుకున్న మీరా గురించి తెలియాలంటే...

అది 2007... రగ్బీ టూర్‌ఎయిడ్ నేషన్స్ కప్‌ను గెలవాలన్న ఆశయంతో అండర్-14 కేటగిరీలో, 12 మంది గిరిజన ఆటగాళ్లతో... దేశాలు దాటింది టీమ్ ఒడిశా. అంతటా విమర్శలే. కనీస సహాయం లేదు. అయినా ప్రతిభ మీద నమ్మకంతో బరిలోకి దిగింది. ప్రత్యర్థి దేశాన్ని చిత్తు చేసి కప్‌ను సాధించింది. రికార్డు సృష్టించింది. ఆ విజయాన్నీ, వేడుకల్నీ, వాళ్ల కష్టాన్నీ టీవీలో కథలు కథలుగా చెబుతుంటే చూసి ప్రేరణ పొందింది చిన్నారి మీరా. అప్పుడే నిర్ణయించుకుంది తనూ రగ్బీ క్రీడాకారిణి కావాలని. కోరుకుంటే సరిపోతుందా... సరైన శిక్షణ, ఆహారం, వసతులు ఉండాలిగా! వీటన్నింటికీ నోచుకోని పరిస్థితి మీరాది. కనీసం మూడుపూటలా తిండి దొరకడం కూడా కష్టమయ్యేదట.

ఒడిశా, కియోంఝర్ జిల్లాలోని గోపాల్‌పుర్ గ్రామంలో పుట్టిందీమె. మీరాకు మూడేళ్ల వయసున్నప్పుడే తల్లి అనారోగ్యంతో మరణించింది. తండ్రి దుర్గా హెంబ్రమ్ సన్నకారు రైతు. 'మేం ఐదుగురం సంతానం. నాన్నకు మా ఆలనా పాలనా చూసుకోవడం కష్టమయ్యింది. దాంతో మమ్మల్ని అనాథాశ్రమంలో చేర్పించాలని నిశ్చయించుకున్నారు. స్థానిక ఆశ్రమంలో చేర్పించారు. అక్కడా కష్టాలే. తిండి, బట్ట, మౌలిక వసతులు కూడా సరిగ్గా ఉండేవి కాదక్కడ. కానీ చదువు మాత్రం బాగా చెప్పేవాళ్లు. దాంతో అక్కడే ఉండిపోయాం. కొన్నాళ్లకు నన్ను దత్తత తీసుకోవడానికి ఓ కుటుంబం వచ్చింది. ఏవో కారణాల వల్ల అదీ జరగలేదు. ఇలా ఎవరో పెంచి పోషిస్తారని ఆశ పడకుండా చదువుకుంటే నా కాళ్ల మీద నేను నిలబడొచ్చు కదా అనుకున్నా' అనే మీరా పదేళ్ల వయసులోనే కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (కేఐఎస్ఎస్)లో సీటు సంపాదించింది.

## ఆ మలుపుతో...

'అక్కడ చదువుపైనే ధ్యాసంతా. ఈ క్రమంలోనే టీవీలో రగ్బీ ప్రపంచ కప్ చూశా. అది నన్ను ఎంతగానో ఆకర్షించింది. నేనూ రగ్బీ క్రీడాకారిణి కావాలనుకున్నా. కానీ నా పరిస్థితులు అందుకు సహకరించలేదు. ఇన్‌స్టిట్యూట్ గ్రౌండ్‌లో ఒక్కదాన్నే పరుగులు పెడుతుండేదాన్ని. ఈ క్రమంలోనే కోచ్ రుద్రకేశ్ జెనాతో పరిచయం ఏర్పడింది. అతనితో మాటల్లో రగ్బీ పట్ల నా ఇష్టం చెప్పా.








ఆయన కొన్ని పరీక్షలు పెట్టి... కాస్త శిక్షణ ఇస్తే నేను రగ్బీలో రాణించగలనని అన్నారు. ఆ రోజు నా ఆనందానికి అవధుల్లేవు' అనే మీరాకు అప్పటికి పన్నెండేళ్లే. ఆరో తరగతి చదువుతోంది. ఇక అప్పటినుంచి ఉదయం స్కూల్, సాయంత్రం శిక్షణ. 2010లో న్యూదిల్లీలో జరిగిన జాతీయ టోర్నమెంట్ మీరా మొదటి ఆట. అందులో పాల్గొని స్వర్ణం సాధించిందీమె. అది మొదలు వెనుదిరగలేదు. 2012లో భారత జట్టుకూ ఎంపికైంది. నేషనల్ గేమ్స్‌కు సిద్ధమవుతున్నప్పుడే మీరా తండ్రి చనిపోయారు. తండ్రి కడసారి చూపునకు కూడా నోచుకోలేదు మీరా. 'ఆ దుఃఖం జీవితాంతం నన్ను వెంటాడుతునే ఉంటుంది' అనే మీరా అప్పటినుంచి 2021 వరకూ దాదాపు 12సార్లు అంతర్జాతీయ ఆటల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. జకార్తా, లావోస్, సింగపూర్, కొలంబో, ఫిలిప్పిన్స్ జట్లతో జరిగిన ఆసియా టోర్నమెంట్లలోనూ పాల్గొంది. బెస్ట్ ప్లేయర్‌గా కితాబునూ అందుకొంది.

## క్రీడా ఉపాధ్యాయురాలిగా...

ఆటల్లో పడి చదువును పక్కన పెట్టేయలేదు మీరా. 2019లో బీపీఈడీ డిగ్రీని పూర్తిచేసింది. అంతా సజావుగా జరుగుతుంది అనుకునేలోపే ఓ ప్రమాదం మీరాను ఆటకు దూరం చేసింది. అయినా పరిస్థితులతో రాజీ పడకుండా ఫిట్‌నెస్‌కి ప్రాధాన్యం ఇచ్చి అనతి కాలంలోనే గాయాల నుంచి కోలుకుంది మీరా. ప్రస్తుతం భువనేశ్వర్‌లోని ఆదర్శ్ విద్యాలయంలో క్రీడా ఉపాధ్యాయనిగా పనిచేస్తోంది. యువ అథ్లెట్లకు, వెనకబడిన వర్గాల బాలికలకు క్రీడల్లో శిక్షణ ఇస్తోంది. అంతేకాదు, ఒడిశా మహిళా జట్టుకు రగ్బీలో మెలకువల్నీ నేర్పుతోందీమె.

# చెలరేగిన సంజు శాంసన్..
## సెమీస్‌కు దూసుకెళ్లిన టీమ్ఇండియా



కోల్‌కతా: టీ20 ప్రపంచ కప్ 2026లో టీమ్ఇండియా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. వెస్టిండీస్‌తో జరిగిన ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన 196 పరుగుల టార్గెట్‌ని టీమ్ఇండియా 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సంజు శాంసన్ (97లి; 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తిలక్ వర్మ (27), సూర్యకుమార్ యాదవ్ (18), హార్దిక్ పాండ్య (17), అభిషేక్ శర్మ (10), ఇషాన్ కిషన్ (10) పరుగులు చేశారు. వెస్టిండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 2, జేసన్ హోల్డర్ 2, అకీల్ హోస్సేన్ ఒక వికెట్ పడగొట్టారు. వాంఖడేలో మార్చి 5న రెండో సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో భారత్ తలపడనుంది.

తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్ (40), జాసన్ హోల్డర్ (37లి), రోవ్‌మన్ పావెల్ (34లి), షై హోప్ (32), షిమ్రోన్ హెట్‌మయెర్ (27), షెర్ఫానె రూథర్‌ఫోర్డ్ (14) దూకుడుగానే బ్యాటింగ్ చేశారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 2.. హార్దిక్, వరుణ్ తలో వికెట్ తీశారు.

# అలీసా, బెత్ మూనీ శతకాలు..
## ఆసీస్ భారీ స్కోర్



హోబర్ట్: భారత్‌తో జరుగుతున్న మూడో వన్డేలో ఆస్ట్రేలియా మహిళల జట్టు భారీ స్కోర్ చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 409 పరుగులు చేసింది. భారత్‌పైకి కంగారూలకు ఇది రెండో అత్యధిక స్కోరు కావడం గమనార్హం. ఇప్పటికే రిటైర్‌మెంట్ ప్రకటించిన కెప్టెన్ అలీసా హీలీ (158: 98 బంతుల్లో 27 ఫోర్లు, 2 సిక్స్‌లు) తన చివరి వన్డేలో దంచికొట్టింది. మరో బ్యాటర్ బెత్ మూనీ (106లి: 84 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్) శతకంతో చెలరేగింది. జార్జియా వోల్ (62), కేరీ (34లి) రాణించారు. భారత బౌలర్లలో శ్రీచరణి 2, స్నేహ్ రాణా 2, రేణుకా సింగ్, కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు నెగ్గిన ఆసీస్ ట్రోఫీ గెలుచుకున్న విషయం తెలిసిందే.



## ఎయిర్‌పోర్ట్‌పై దాడి.. భయం భయంగా ఉంది: పీవీ సింధు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన సర్వీసులు రద్దు కావడంతో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు (గ్రాం ాఅఅనష్ట్రబ) దుబాయ్‌లో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. తాజాగా అక్కడి పరిస్థితులపై ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తాము ఉన్న ప్రాంతానికి అతి సమీపంలోనే పేలుడు సంభవించిందని.. ప్రాణభయంతో అక్కడి నుంచి పరుగులు తీశామని పేర్కొన్నారు.

“ఇక్కడి పరిస్థితులు గంట గంటకూ భయానకంగా మారుతున్నాయి. కొన్ని గంటల క్రితం విమానాశ్రయంలో మేము చిక్కుకున్న ప్రదేశానికి దగ్గరగా పేలుడు సంభవించింది. పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. నా కోచ్‌తో సహా అందరం భయంతో అక్కడినుంచి పరుగులు తీశాం. అది మా అందరికీ భయానక క్షణం” అని ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం తామంతా క్షేమంగానే ఉన్నామని తెలిపారు. ఎయిర్‌పోర్టులోని సిబ్బంది, అధికారులు తమను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వెల్లడించారు.

తమ భద్రతకు చర్యలు తీసుకుంటున్న ఇక్కడి అధికారులతో పాటు దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయ సిబ్బందికి సింధు ధన్యవాదాలు తెలిపారు.

శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలు, ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ క్రమంలో దుబాయ్‌లోని ఓ విమానాశ్రయం దెబ్బతింది.

# జింబాబ్వేపై విజయం..
## అగ్రస్థానంతో సెమీస్‌కు దక్షిణాఫ్రికా

టీ20 ప్రపంచ కప్ సూపర్-8లోనూ దక్షిణాఫ్రికా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. దీంతో గ్రూప్ -1 నుంచి అగ్రస్థానంతోనే సఫారీ జట్టు సెమీస్‌లో అడుగు పెట్టింది. జింబాబ్వేతో జరిగిన సూపర్-8 చివరి పోరులో దక్షిణాఫ్రికా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న జింబాబ్వే.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. సికందర్ రజా (73) అదరగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 17.5 ఓవర్లలో 5 వికెట్లను కోల్పోయి 154 పరుగులు చేసింది. దేవాల్డ్ బ్రెవిస్ (42), రికెల్టన్ (31), జార్జ్ లిండె (30లి), డేవిడ్ మిల్లర్ (22), ట్రిసన్ స్టబ్స్ (21లి) రాణించారు. ఓపెనర్లు ఐడెన్ మార్‌క్రమ్ (4), క్వింటన్ డికాక్ (0) విఫలమయ్యారు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా (3/29) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. అతడితోపాటు ముజరబాని, ఎవాన్స్ చెరో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా సికందర్ రజా నిలిచాడు. ఇప్పుడీ విజయంతో దక్షిణాఫ్రికా సెమీస్‌లో న్యూజిలాండ్‌ను ఢీకొట్టనుంది. మార్చి 4న కోల్‌కతా వేదికగా తొలి సెమీఫైనల్ జరగనుంది.

రజా ఒక్కడే..

అంతకుముందు జింబాబ్వే ఇన్నింగ్స్‌లో కెప్టెన్ రజా ఆటే హైలైట్. సహచర బ్యాటర్లు విఫలమైన వేళ.. ఒంటరి పోరాటం చేశాడు. దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాడు. ఆఖర్లో క్లివె మదాండె (26లి) వేగంగా ఆడటంతో జింబాబ్వే స్కోరు 150ం దాటింది. బ్రియాన్ బెనెట్ (15), డియాన్ మయెర్స్ (11), మరుమాని (7), బర్ల్ (5), మున్యాంగా (2), బ్రాడ్ ఎవాన్స్ (8) నిరాశపరిచారు. సఫారీ బౌలర్లలో మఫాకా 2, బాష్ 2.. లిండె, ఎంగిడి, నోకియా తలో వికెట్ పడగొట్టారు.



Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131